ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 19, 2026 | సంపుటి - 22 | సంచిక 201 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం

**యువతను చీట్ చేసిన కాంగ్రెస్**

2

- ప్రశ్నిస్తున్న నిరుద్యోగులపై పోలీసులతో దాడులు
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చి మోసం చేసిందని నిరుద్యోగల యువకులు, నిరుద్యోగ సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. - నినాదం

తెలంగాణలో పెరుగుతున్న

## ఉష్ణోగ్రతలు

- కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత
- నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు
- ఏప్రిల్‌లో మరింత పెరిగే అవకాశం

2

దేశాన్ని విభజించే

## కుట్రలను ఆపారు

- రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం
- వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు
- ఎక్స్ వేదికగా స్టాలిన్ వెల్లడి



## విద్యతోనే సమాజ మార్పు

- ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ అభివృద్ధి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అభివృద్ధి పనులకు శ్రీకారం

5



దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను

# అడ్డుకున్నాం

- మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు
- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగుదేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

2

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(నినాదం):** 'పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని సీఎం రేవంత్ అన్నారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి



రెండోవిడత రైతుభరోసా

## విడుదలకు సిద్ధం

20న కాటారాం సభలో విడుదల చేయనున్న సీఎం రేవంత్



మహిళలకు విపక్షాలు

# వ్యతిరేకం

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**

- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(నినాదం):**

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు.

▸▸తరువాయి 2లో..



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

6

- కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్
- ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

# హర్మూజ్ మూసేస్తున్నాం



- ప్రకటించిన ఇరాన్
- తమ నౌకలపై అమెరికా నిర్బంధమే కారణమని వెల్లడి
- పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు
- రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు

పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు ప్రకటించింది.

2

## 16 మంది ఎంపీలు ఉండి ఎందుకు?

### తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య



- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పాట్లు పరిశీలన

భూముల మార్కెట్

## విలువ పెంచే ప్రతిపాదన

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి


- అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్,ఏప్రిల్18(నినాదం):**

త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు.

▸▸తరువాయి 2లో..





# హర్మూజ్ మూసేస్తున్నాం..

**టెహ్రాన్,ఏప్రిల్ 18(నినాదం):**
అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొన సాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టలన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమ చారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా`ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదిక గానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటిం చింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బందనం ఉన్నంత వరకు హర్మూజ్ జల సంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొన సాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మూజ్‌ని మూసివేస్తు న్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పు కొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

**పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు**
తాజాగా హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై కాల్పులు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. రెండు వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులకు పాల్పడినట్టు అంత ర్జాతీయ మీడియా పేర్కొంది. వాటిల్లో భారత జెండా ఉన్న ట్యాంకర్ ఒకటి ఉన్నట్లు సమాచారం. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న రెండు వాణిజ్య నౌకలపై ఐఆర్‌జీ సీకి చెందిన ఇరాన్ గన్‌బోట్లు కాల్పులు జరిపాయి. అయితే ఈ దాడిలో ట్యాంకర్లు, వాటిల్లోని సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని సమాచారం. ఈ నేపథ్యంలో భారత్‌కు చెందిన మరో రెండు నౌకలను దారి మళ్లించినట్టు 'ట్యాంకర్ ట్రాకర్స్' తెలిపింది. ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్న ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధి నుంచి వెనక్కి మళ్లినట్టు సమాచారం. కాగా, అమెరి కాతో చర్చల సందర్భంగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు శుక్రవారం ఇరాన్ ప్రకటించింది. అయితే ఇరాన్ ఓడ రేవుల చుట్టు అమెరికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఇరాన్ తిరిగి హోర్ముజ్ జలసంధిని మూసేసింది. హోర్ముజ్ జలసంధిని మూసేసినట్టు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ కాల్పులు జరిగాయి.

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలి యజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298`230 ఓట్ల తేడాతో ఇది వీగిపో యింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షన ర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటా యించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

## 16 మంది ఎంపీలు ఉండి ఎందుకు..

**జగిత్యాల,ఏప్రిల్18(నినాదం):** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆరఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆ రఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల వి□ద విషం చిమ్మే ప్రయత్నం చేస్తు న్నారని ఆరోపించారు. భారత్ ` పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీ సిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆ రఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభా వాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆరఎస్ ప్రభుత్వం రాబో తుందని, దానికి నిదర్శనం బీఆరఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రీడ్, క్రాస్ బ్రీడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, నినాదం:**
తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎప్రిల్ తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరిమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు

**చెన్నై, నినాదం:** లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగి పోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలి మిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్ల మెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్య వాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవస రమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగు రవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించనివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు.శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు.




# రెండు లక్షల ఉద్యోగాల పేరుతో మోసం

**హైదరాబాద్, నినాదం:**

ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నిక లకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చి మోసం చేసిందని నిరుద్యోగల యువకులు, నిరుద్యోగ సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని , ఎన్నిక లకు ముందు ఇచ్చిన వాగ్దానాలపై ప్రశ్నిస్తున్న నిరు ద్యోగులపై పోలీసులతో విచక్షణారహితంగా దాడులు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు. నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీది నయవం చన అని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
తెలంగాణ జర్నలిస్టులు ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణలో ఉద్యోగాలు– నిరుద్యోగ సమస్య' అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ ఎ. రమణకుమార్, యార నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. ఉద్యోగం వ్యక్తిగత అవసరమే కాదు వ్యవస్థ అవసర మని, విధాన నిర్ణయాలు తీసుకునేవాళ్లు ఈ కోణంలో ఆలోచిస్తే సానుకూల దృక్పథంతో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తారు. ఈ ఆలోచన లేకపోవడంతో తెలంగాణలో నిరుద్యోగం బాగా పెరి గిపోయింది. దీనికి ప్రధాన బాధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు. కానీ ఉపాధి కల్పించాలి. దురదృష్టవశాత్తు అధికా రంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు చాలా హామీలు ఇచ్చింది. ఉద్యోగం రావాలంటే రేవంత్ పోవాలి. నిరుద్యోగానికి ఇదే పరిష్కారం అన్నారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా మన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామ న్నారు. ప్రభుత్వ రాయితీతో ఏర్పడిన కంపెనీలో 75 శాతం మంది తెలంగాణ యువతకే ఉద్యోగాలు కల్పి స్తామన్నారు. మొదటి క్యాబినెట్ లోనే మెగా డీఎస్సీ అన్నారు. ఇట్లా చెట్ల మీద విస్తర్లు కుట్టినట్టు హామీలు ఇచ్చారని మండిపడ్డారు. 67 ఉద్యోగాలు ఇచ్చామని అసెంబ్లీలో చెప్పారు. వాస్తవానికి వాళ్లు భర్తీ చేసింది 17 వేల ఉద్యోగాలు మాత్రమే. ఈ రెండున్నర సంవత్సర పాలనలో ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఖాళీలు ఉన్నాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంపద సృష్టించేవా డికే పాలకుడిగా కొనసాగే హక్కు లేదు. ఏ మొఖం పెట్టుకుని అశోక్‌నగర్ కు రాహుల్, ప్రియాంక గాంధీని రేవంత్ రెడ్డిని తీసుకెళ్లారని దాసోజు ప్రశ్నించారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి వాళ్లతో ఓట్లు వేయించుకుని వాళ్లతో మాట్లాడటానికి సమయం లేదు. విద్యార్థులు, నిరుద్యోగుల పట్ల అమానుషంగా ప్రవర్తించడానికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారా అని నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. ప్రైవేట్ ఉద్యోగాలు భర్తీ కావడం లేదు. ఇవాళ చాలా కంపెనీలు వెళ్లి పోయాయి. ఇంత దుర్మార్గం జరుగుతుంటే హిల్ట్ పాలసీ పేరుతో ఉద్యోగాలు కల్పించే కంపెనీలను మూతపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

టీజీపీఎస్సీ మాజీ సభ్యులు సి. విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే కేరళ మోడల్ ఉద్యోగ నియామకాలు జరగాలని అన్నారు. ప్రైవేట్ సంస్థల్లో కూడా స్థానికులకు ఉద్యోగాలు వచ్చే ప్రభుత్వాలు కఠినమైన జీవో తీసు కురావాలని, అప్పుడు నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఉద్యమకాలంలో ప్రచారం చేశాం. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 12 ఏళ్ల తర్వాత ఇంకా నిరుద్యోగం గురించి మాట్లాడుకుంటున్నా మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితికి కారణం రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తులు, పార్టీలు, సంస్థలు మౌనంగా ఉండటమే అన్నారు . తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యోగ సంఘాలు వాళ్ల డిపార్ట్‌మెంట్‌లో ఖాళీల భర్తీ గురించి ప్రశ్నించే పరిస్థితి లేదని , 2014 లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే , ఇప్పుడు 2 లక్షల ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లక్షా అరవై వేల ఉద్యోగాలు భర్తీ చేసినా, ఈ పన్నెండేళ్ల కాలంలో రిటైర్మెంట్ వల్ల ఏర్పడిన ఖాళీలతో ఆ సంఖ్య 2 లక్షలకు చేరిందన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణం కోసం జర్నలిస్టుల ఆధ్వర్యంలోనే అన్ని వేదికలను ఐక్యం చేసే కృషి జరగాలని విఠల్ అన్నారు. రెండు లక్షల ఖాళీలతో పాలన ఎలా సమ ర్థవంతగా నడుస్తుందని ప్రశ్నించారు. బ్యూరోక్రాట్స్ మాత్రమే ప్రభుత్వాలను నడుపుతు న్నారని అందువల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నా యని వాపోయారు.

ఆందోల్ మాజీ శాసనసభ్యులు క్రాంతి మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్య ఇప్పటిది కాదని అన్నారు. శాశ్వత పరిష్కారం కావాలంటే ఐక్యంగా ముందుకు రావాలన్నారు. దీనికోసం నిరుద్యోగల జేఏసీ ఏర్పాటు చేయాలని, దీర్ఘకాలికంగా పోరాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. రాష్ట్ర గ్రంథాల పరిషత్ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్ ప్రభుత్వాన్ని స్తంభింపజేసే శక్తి నిరుద్యోగులకు ఉన్నది. కాబట్టి మీరంతా సంఘటితమై ఉద్యమిస్తే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల సాధ్యమవుతుంద న్నారు. రేవంత్ రెడ్డి ఉద్యోగం ఇస్తాడని, నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చారు. దీన్ని నిరుద్యోగులు విశ్వసించారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసింది. అసెంబ్లీ వేదికగా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చింది చెప్పారు. కానీ బైట అబద్ధాలు ఆడుతున్న దన్నారు.

ఆర్థిక విశ్లేషకులు డి. పాపారావు మాట్లాడూతూ.. ప్రైవేటీ కరణ, టెక్నాలజీ పెరిగాక ఉద్యోగాలు తగ్గి పోయాయి. అమెరికాలో ఉద్యోగాలు పోయాయి. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకపోవడానికి పొదుపు చర్యల పేరుతో ప్రపంచ బ్యాంక్ పెట్టిన షరతుల్ల వల్లే అన్నారు. పోటీ పరీక్షల నిపుణుడు అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఎలాగూ ఇవ్వదు. కాబట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి మధ్యాహ్న భోజనం పెట్టాలన్నారు. . కాంగ్రెస్ ఇచ్చినవి 17 వేల ఉద్యోగాలు మాత్రమే అన్నారు. అనాన్ ముల్కీ గో బ్యాక్ అంటే తప్పా లక్షలాది మంది నిరుద్యోగులకు పరిష్కారం దొరక దన్నారు. మాజీ వీసీ ప్రొఫెసర్ సీతారామరావు మాట్లాడుతూ.. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాదు కాబట్టి వివిధ జిల్లాల్లో ఉన్న వనరు లను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా ప్రభుత్వం పాలసీ రూపొందించాలి. ఆయా రంగాల్లో అవసరమైన సిల్క్ నిరుద్యోగులకు నేర్పించాలి. 5 శాతం కంటే నిరుద్యోగ సమస్య ఉండకుండా చూడాలన్నారు.జర్నలిస్ట్ నాయకులు మారుతీ సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఉద్యో గులకు జీతాలు పెంచుతామని, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇవి అమలుకాలేదు. వీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలి స్టులు నవీన్,నర్ర విజయ్, ఆసరి రాజు, నిరుద్యోగ జేఏసీ నాయకులు భూక్యా కుమార్, సింధూరెడ్డి, ప్రత్యూష, కొడంగల్ రవికుమార్ డీవైఎఫ్‌వై నాయకులు వెంకటేష్, పీవైఎల్ నాయకులు బీఎస్ కృష్ణ, బీఆర్ఎస్వీ నాయకులు తుంగబాలు, ఐఐటీ స్కాలర్ రమావత్ మోహన్, ఇజాజ్,హరీశ్, పీడీఎస్‌యూ విద్యార్థి నేత మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి భ్రూణహత్యే

**కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు**

**అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం**

**అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం**

**ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు...మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు**

**జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు**

న్యూఢిల్లీ : భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నా యని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమో దింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకు న్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, త□ణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ`భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్□షన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్□షన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే చేపడతామని పేర్కొన్నారు. సమ్మర్ తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవ కాశముందని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదు లను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే నాలుగు రకాల ఫిర్యాదులను గుర్తించి వాటి పరిష్కా రానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. ఏ శాఖ ఎవరికీ శాశ్వతం కాదని, శాఖలపై ఆశలు పెట్టుకోవడం సహజమని మంత్రి వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో తనపై ప్రతిపక్షం విమర్శలు చేసిన ప్పుడు ఇతర మంత్రులు తనకు మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రతిపక్షం ట్రాప్‌లో పడకుండా ఓపికగా సమాధానాలు ఇచ్చానని అన్నారు. ఇక బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై లిస్ట్ తయారు అవుతోందని, సరైన సమయంలో అన్ని విషయాలు బయటకు వస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

### ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష
తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుని వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత□త్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్టల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్దం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారం భించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడిం చారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియే షన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేందప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆది లాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివ□ద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవ సరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూ లంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.




# దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం

దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు స□ష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వే షన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజ ర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయి తీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొల గించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్□లను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు.



మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయ లేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్
హైదరాబాద్,ఏప్రిల18(ఆరఎనఎ): తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణ యించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ధి చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూ రనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హావి□లను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

# మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

**ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది**
**మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం**
**నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన**
**ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం**



**నిడదవోలు, ఏప్రిల్ 18 (నినాదం) :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, క ందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం, స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయీ హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవ ర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు. మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.

## ప్రకాశ్‌రాజ్‌పై వందకోట్లకు పరవునష్టం

**కేసు దాఖలు చేసిన టిటిడి బోర్డ్ సభ్యుడు భాను**

**తిరుపతి, ఏప్రిల్ 18 (నినాదం) :** నటుడు ప్రకాశ్ రాజ్‌పై టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి పరువు నష్టం దావా వేశారు. రామలక్ష్మణులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్లకు దావా వేశారు. భాను ప్రకాశ్ తరఫు న్యాయవాది.. ప్రకాశ్ రాజ్‌కు లీగల్ నోటీసులు పంపించారు. హిందువుల మనోభావాలు కించపరిచేలా ఆయన వ్యాఖ్యలు చేశారని భాను ప్రకాశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా హిందువులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో రామ లక్ష్మణులపై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. రామలక్ష్మణులు ఉత్తరభారతదేశం నుంచి వచ్చిన వలస కూలీలు అంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరభారత దేశానికి చెందిన రామలక్ష్మణులు.. దక్షిణాదికి చెందిన రావణుడి పొలంలో పండ్లను దొంగతనం చేశారని అన్నారు. అయితే రామలక్ష్మణులను వలస కూలీలు అంటూ ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
PICHATUR
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 20.07.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:
Muthoot Finance Ltd
Ground Floor, D.No:3-269,
Bazar Street, Pichatur, Tirupati District,
Andhra Pradesh State, Pin - 517587.
Phone No - 09188903978, 08138910104.
Email id : mgpic4214@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance

## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

**నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం**
**మండిపడ్డ జనసేన నేత నాగబాబు**



**అమరావతి, ఏప్రిల్ 18 (నినాదం) :** ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపునిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిష్యత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు.

# మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

**పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం**
**రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది**
**రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది**
**మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు**

**నిడదవోలు, ఏప్రిల్ 18 (నినాదం) :** గోదావరి పుష్కరాలను వచయ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తావని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. అక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. అక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు. ఆ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుని, అక్వాను అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నిడదవోలు పర్యటనలో తక్కువ అభివృద్ధి చూపించిన శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే ఆకస్మిక తనిఖీలకు వస్తానని తెలిపారు. బాగా పనిచేస్తే అభినందిస్తానని.. లేకపోతే పని నేర్పిస్తానని.. అప్పటికీ బాగాలేకపోతే.. ఇక బాగుండదని హెచ్చరించారు. అధికారులు, తాను ప్రజలకు సేవకులం మాత్రమేనని.. పెత్తందార్లం కామని స్పష్టం చేశారు. కొన్ని శాఖలకు వ్యసనాలు ఉన్నాయని.. ఆ వ్యసనాలు పోవాలని సీఎం చంద్రబాబు మందలించారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేశ్‌లు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ మార్పు





**ఎడ్యుకేషన్ హబ్‌గా అందోల్ అభివృద్ధి**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**మంత్రి సుడిగాలి పర్యటనలో రూ. 27.76 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.**
**పాలిటెక్నిక్‌లో రూ. 43 లక్షలతో మెకానికల్ వర్క్‌షాప్ ప్రారంభం**
**నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు ప్రాధాన్యం**

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్18 (నినాదం):** విద్యే సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు. శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ హాలాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ. 43 లక్షలతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని, అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే పాలిటెక్నిక్, జేఎన్టీయూ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, వ్యవసాయ, మహిళా కళాశాలలతో పాటు మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బాలికల భద్రత, వసతుల విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధులు రూ. 10 కోట్ల తో నియోజకవర్గంలోని విద్యాసంస్థలలో మౌలిక వసతుల మెరుగుదల పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా, మంత్రి తన పర్యటనలో భాగంగా రూ. 27.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అందోల్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించగా, చెరువు కట్ట వద్ద రూ. 5 కోట్లతో నిర్మించనున్న పర్యాటక రెస్టారెంట్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 20 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం పనులను ప్రారంభించారు. రూ. 53 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం మొదటి అంతస్తును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ పాండు, ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్,న్యూ లాండ్ ఫౌండేషన్ ప్రతినిధి డి వి రెడ్డి,సర్పంచ్ సంధ్యా రాణి, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తత్వ ఇంటర్నేషనల్ స్కూల్లో అరైవ్ అలైవ్ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి పలు సూచనలు..**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరవ రోజు జీడిమెట్ల ట్రాఫిక్ ఏసిపి కె. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని తత్వ ఇంటర్నేషనల్ స్కూల్, గాజులరామారం నందు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించడమే కాకుండా, రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రధాన కారణాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రాణరక్షణ ప్రయోజనాలు, హెల్మెట్ స్ట్రాప్ సరిగా ధరించకపోతే జరిగే ప్రమాదాలు, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల కలిగే ముప్పు, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై వీడియోల ద్వారా వివరంగా తెలిపారు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, బస్సు అటెండర్ల వివరాలు పరిశీలించి, అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్లు తమ డ్రైవింగ్ అనుభవాలను పంచుకుని, భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందించడమే లక్ష్యంగా తీసుకున్నారు.

## పార్కుల అభివృద్ధితో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి, ప్రగతి నగర్ లోని కాకతీయ నగర్ తో పాటు ప్రశాంతి గోల్డెన్ హిల్స్ ప్రాంతాలలో పర్యటించి సర్వేపల్లి రాధా కృష్ణన్ పార్క్, ఐలమ్మ పార్క్, కెప్టెన్ ఉన్ని కృష్ణన్ పార్కును బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు వ్యాయామంతోపాటు, పిల్లల ఆట విడుపు కోసం ఏర్పాటుచేసిన కాలనీలలోని పార్కులను అభివృద్ధి పరచడం, కాలనీలోని రోడ్లు, భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులతో త్వరిత గతిన పూర్తిచేయడంతో పాటు త్రాగునీటి సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను అదేశించారు. కాలనీలోని సమస్యలను అన్నింటిని అభివృద్ధి పరచడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ సాబెర్ అలీ, వివిధ విభాగాల అధికారులు, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు బాలాజీ నాయక్, గాజుల సుజాత, నాయకులు అజయ్ చౌదరి, సాంబశివ రెడ్డి, క్రిష్ణ మంజరి, శ్రీకర్ గుప్త, ప్రదీప్, స్వామి, చంద్రయ్య, మహమ్మద్ సలీం, కాలనీ వాసులు వాసు, రామకృష్ణ రెడ్డి, లక్ష్మి, సబిత, పద్మ , అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని ఖండించిన బీజేపీ

**కరీంనగర్‌లో నల్ల జెండాలతో నిరసన; కాంగ్రెస్ మిత్రపక్షాలు క్షమాపణ చెప్పాలని డిమాండ్**
**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం ) :** కరీంనగర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాల వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ చౌక్ వద్ద ఆందోళన జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సహా పార్టీ నాయకులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నల్ల జెండాలు, బెలూన్లు ఎగురవేస్తూ కాంగ్రెస్ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టగా, కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమని అన్నారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యతను విస్మరించి, పార్లమెంటులో తప్పుడు వైఖరిని ప్రదర్శించారని విమర్శించారు. బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్, మిత్రపక్షాలు మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లును ముందుకు తీసుకువస్తున్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఆలస్యం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారికి భవిష్యత్తులో మహిళలు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్స్ చొప్పరి జయశ్రీ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, బీజేపీ నాయకులు,గుగ్గిళ్ల రమేష్, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్‌ను సమస్యలపై కలిసిన గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ సర్కిల్ గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం మాజీ ఎమ్మెల్యే ఉమా శ్రీశైలం గౌడ్ ను మర్యా దపూర్వకంగా కలిసి తమ కాలినిలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ నగర్ లో చేపట్టవలసిన అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక వసతులను తొందర్లోనే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. నియోజకవర్గం లోని పలు బస్తీలు, కాలనీల నుండి వచ్చిన స్థానిక ప్రజల నుండి వినతులను సైతం స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేసి, ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తానని గతంలోనే తెలిపినట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, లింగం యాదవ్, వెంకటేష్ యాదవ్, భాస్కర్, యాదగిరి గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సాయి జీనియస్ హైస్కూల్‌కు ఉత్తమ పాఠశాల ప్రిన్సిపాల్ చౌకి సుధా రమేష్‌కు గౌరవం






**కోరుట్ల, ఏప్రిల్18 (నినాదం):** కోరుట్ల సాయి జీనియస్ హైస్కూల్ ప్రొఫైల్ పబ్లిషర్స్ ముంబాయి కరికులం సమర్థవంతంగా అమలు చేయడం లో జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాల ప్రిన్సిపాల్‌గా ఎంపికైన చౌకి సుధా రమేష్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ లోని నోవిటాల్ కన్వెన్షన్ లో బహూకరిం చారు. వారి విశిష్ట నాయకత్వం, అంకిత భావం, విద్యా రంగంపై నిబద్ధతతో ఘనత సాధ్యమైందని విద్యా వర్గాలు ప్రశంసిస్తున్నాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సాధన, నాణ్యమైన బోధన, సృజనాత్మక విద్యా అమలు ప్రశంసనీయం.ఈ సందర్భంగా సాయి జీనియస్ హైస్కూల్ కరెస్పాండెంట్ చౌకి సుధా రమేష్ మాట్లాడుతూ "ఇది మా పాఠశాలకు గర్వకారణం. ఈ ఘనతకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞత లు తెలిపారు. సుధా రమేష్ మరిన్ని విజయాలు సాధిస్తాశీ అని ఆశిస్తున్నట్లు తెలిపారు. టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది కలిసి చౌకి సుధా రమేష్ అభినందిస్తూ సన్మానించారు.

ఎడిటోరియల్

## విపక్షాల ఐక్యతను బలోపేతం చేసిన మోడీ !

ప్రజాస్వామ్యంలో నిరంకుశం చేస్తామంటే కుదరదు. ప్రతి విషయంలోనూ అలాగే వ్యవహరిస్తున్న మోడీ, ఇప్పుడు 131వ రాజ్యాంగ సవరణ విషయంలోనూ అలాగే చేసారు. మహిళా బిల్లు సందర్భంగా సరిగ్గా అదే జరిగింది. బిజెపి నిరంకుశ విధానంపై ఓరకంగా తిరుగుబాటుగానే భావించాలి. అలాగే విపక్షాలను ఐక్యం చేసిన ఘనత కూడా మోడీదనే చెప్పాలి. వారి ఓటు చెక్కుచెదరకుండా వేయగలిగారు. అలాగే వారంతా ఒక్కటిగా నిలబడేలా చేశారు. ఇది భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపుగా భావించాలి. అందుకే 131వ రాజ్యాంగ సవరణ వీగిపోయింది. ఇకపోతే మహిళా బిల్లు వేరు..డీ లిమిటేషన్ వేరు. 2023లోనే దీనిని ఆమోదించి, 2029 నుంచి అమల్లోకి తీసుకుని వస్తామని గతంలోనే చెప్పారు. అనూహ్యంగా ఇప్పుడు రెండూ కలగలిపి తీసుకుని రావడం ద్వారా బిజెపికి శృంగభంగం తప్పలేదు. నిజానికి ఈ బిల్లులను తీసుకుని వచ్చే ముందు అఖిలపక్షంలో చర్చించలేదు. విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోలేదు. సొంతపార్టీలో చర్చించలేదు. ఎన్‌డిఎ పక్షాలతోనూ చర్చించలేదు. బహుశా మోడీ, అమిత్ షాలు మాత్రమే చర్చించుకుని ఈ సవరణ బిల్లుకు యత్నించి ఉంటారు. బహుశా వారు ఇలాంటి పరిణామం ఎదురవుతుందని కూడా ఊహించి ఉంటారు. దీనిని ఆసరాగా చేసుకుని విపక్షాలను ఎండగట్టాలన్న ఉద్దేశం కూడా ఇందులో దాగి ఉంటుంది. అయితే విపక్షాల ఐక్యత ఇప్పుడు మోడీకి సవాల్ కానుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి సంపూర్ణ మెజార్టీ కోల్పో యింది. కేవలం ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసా గుతోంది. కనీసం ఎన్‌డిఎ పక్షాలతో అయినా మోడీ సమ గ్రంగా చర్చించి ఉంటారని అనుకోవడానికి లేదు. ఒకప్పుడు బిజెపిలో మేధావి వర్గం ఉండేది. ఏదైనా సమస్యను ముందు పార్టీలో మేధావి వర్గంతో చర్చించేవారు. ఎత్తులు వేసేవారు. కానీ మోడీ వచ్చాక పెద్దలను దూరం పెట్టారు. ఇప్పుడు పెద్దా, చిన్నా అంతా ఆయనే. అందుకే మహిళా బిల్లు ముసుగులో డీలిమిటేషన్ తీసుకుని రావాలన్న ఎత్తుగడలను ప్రతిపక్షాలు ఉమ్మడి గా చిత్తుచేశాయి. మహిళా బిల్లును ఉన్నపళంగా అమలు చేయడానికి విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ మోడీ ఎందుకనో అలా చేయకుండా మెలిక పెట్టారు. డీలిమిటేషన్ వల్ల కూడా సభ్యుల సంఖ్య పెరిగితే కూడా నష్టమే. 542 స్థానాలు ఉన్న లోకసభ 600 వరకు పెరిగితే ఫర్వాలేదు. కానీ 816 లేదా 850కి పెంచాలన్న తీరు మాత్రం ఆమోదించదగది కాదు. రాజకీయంగా పదవులు పెరిగితే దేశానికి నష్టమే తప్ప లాభం లేదు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో బిజెపి వ్యవహరించిన తీరు, దానిని తరస్కరించిన వైనం బిజెపికి గుణపాఠం కావాలి. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేయకుంటే విపక్షాలు మరింత ఐక్యం అవుతాయని నిరూపించాయి. ఇప్పటికే సర్ ప్రక్రియ సెగరేపుతోంది. ఇప్పుడు 131 సవరణ తోడయ్యింది. ప్రజలు ఎప్పుడూ బిజెపి వెంటే ఉం టారని అనుకోవడానికి లేదు. తాజా 131 సవరణ ప్రతిపాదన దక్షిణాదిలో కూడా తీవ్ర చర్చకు దారితీసింది. తమకున్న అధికారం పోతోఉందని, తమ ప్రాతినిధ్యానికి విలువ ఉండదన్న భావనలో ఇక్కడి నేతలు వచ్చారు. అందుకే దక్షిణాది నేతలు కేంద్ర ప్రభుత్వం హడావిడిగా తెచ్చిన నియోజక వర్గాల పునర్విభజన బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసారు. మోడీ సర్కా రుకు ఓటమి రుచి చూపించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముందు పెట్టి.. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకోవాలన్న కేంద్ర ఎత్తుగడను లోక్‌సభలో శుక్రవారం మూకుమ్మడిగా తిప్పికొట్టడం వెనక ఈ ఐక్యత స్పష్టంగా కనిపించింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు సభలో వీగిపోయేలా చేయటంలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు కూడా కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలు మినహా తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలోని ఎన్డీయే యేతర పార్టీల ఎంపీలంతా ఈ బిల్లును మరో ఆలోచనకు తావులేకుండా తిరస్కరించారు. తమిళనాడుకు చెందిన 38మంది, కేరళలోని 20 మంది, తెలంగాణలోని 9మంది, కర్ణాటకలోని 9మంది ఎన్డీయే యేతర ఎంపీలు డీలిమిటేషన్ బిల్లును అడ్డుకోవటంలో కీలకపాత్ర పోషించారు. డీలిమిటేషన్ బిల్లును బహిరంగా తగులబెట్టి తమ నిరసన ఏ స్థాయిలో ఉంటుందో చూడాలని కేంద్రాన్ని తమిళనాడు సిఎం స్టాలిన్ సవాల్ చేశారు. పార్లమెంటులోనూ తమిళనాడు ఎంపీలు నల్ల దుస్తులు ధరించి బిల్లుకు వ్యతిరేకంగా బలంగా పోరాటం చేశారు. కొత్తగా జనాభా లెక్కలను సేకరించకుండానే మోదీ సర్కారు ఏకపక్షంగా, హడావిడిగా డీలిమిటేషన్‌కు పూనుకోవటంపై అందరిలోనూ అనుమానాలు బలపడ్డాయి. కేంద్రం దక్షిణాదికి ద్రోహం చేస్తోందని ఎలుగెత్తారు. తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండానే భవిష్యత్తులో ఉత్తరాది బలంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా దక్షిణాది ప్రాతినిధ్యంతో పనిలేకుండా చేయటమే మోదీ సర్కారు అసలు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని బలహీనపర్చి, దేశ ఎన్నికల ముఖచిత్రాన్నే మార్చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని కమ్యూనిస్టు పార్టీలు కూడా పోరాటం చేశాయి. అందుకే కసిగా ఉన్న స్టాలిన్ 'ఢిల్లీని తమిళనాడు ఓడించింది' అని ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పుడు బిజెపి పునరాలోచన చేయాలి. పెద్దలను, మేధావులను గౌరవించడం అలవాటు చేసుకవాలి. కీలకమైన ఇలాంటి సవరణల సందర్భంలో విపక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. డీలిమిటేషన్ కూడా లిమిట్ దాటకుండా సీట్లను కుదించాలి. అందరి ఆమోదంతో మళ్లీ బిల్లును ప్రవేశ పెట్టడం ద్వారా ముందుగా మహిళా బిల్లుకు ఆమోదం దక్కేలా చూడాలి. అప్పుడే పోయిన పరువు కొంతయినా దక్కుతుంది. అంతే తప్ప మహిళా బిల్లును వ్యతిరేకించారన్న ప్రచారం ఫలితం ఇవ్వదని గుర్తించాలి.

## మంచి అలవాట్లతో కాలేయ ఆరోగ్యం

(19 ఏప్రిల్ "ప్రపంచ కాలేయ దినం" సందర్భంగా)

కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీకరించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారుచేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయుట లాంటి 500లకు పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస జ్ఞానాన్ని మనం కలిగి ఉంటూ, లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలిచి జీవనశైలినా మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయస్సుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరమని గమనించాలి.

**కాలేయ అనారోగ్యానికి కారణాలు, లివర్ వ్యాధి లక్షణాలు:**

ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారణ జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు అవుతాయని గమనించాలి. దురలవాట్లు పెరిగిపెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్‌క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయఅనారోగ్యాల్లో కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరితే కాలేయం దీర్ఘకాలిక అలసట అనుభవంలోకి రావడం, చర్మం/కండ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి.

**కాలేయ ఆరోగ్య పరిరక్షణకు చిట్కాలు:**

మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితం కావడం, ఆరోగ్యం సమకూరడం కలుగుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉం డడం లాంటిఅంశాలు మనకాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# బయ్యారంలో గ్రీన్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు



### కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్
### ప్రియాంకను కలిసి బిల్లును ఓడించినందుకు అభినందనలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18(నినాదం):** కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరఫున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## దేశంలో స్త్రీలు.. స్త్రీల సాధికారికత... చట్టసభలో మహిళా బిల్లు

వైదికయుగం తొలిదశలో క్రీస్తుపూర్వం 2000 నుండి క్రీస్తుపూర్వం 1000 భారతీయ స్త్రీలు ఉన్నతమైన అంతస్తులు కలిగి ఉండేవారని చారిత్రక అధ్యయనాలు పౌరాణిక సాహిత్యం తెలియజేస్తున్నాయి. వైదిక స్త్రీల పరిస్థితులు ముఖ్యంగా వైదిక అధ్యయనం చేయడం మతపరమైన అంతస్తు ఉన్నతంగా ఉండేది . ఋగ్వేద కాలంలో స్త్రీలు పురుషులు సమాన అంతస్తులు కలిగి ఉండేవారు. ఈ కాలంలో వివాహం తప్పనిసరి కాదు కేవలం సామాజిక మతపరమైన విధి. అయితే పురాణ ఇతిహాస వివాదాలతో స్త్రీల అంతస్తులు దిగజారిపోయింది. ఈ యుగంలో స్త్రీపురుషులను సమానంగా చూడలేదు. వైదిక విజ్ఞానం స్త్రీలకు అందుబాటులో లేకుండా పోయింది. మత సంస్కారాలలో స్త్రీలు మూగగా ఉండే భాగస్వాములైనారు. ప్రాచీన న్యాయకోవిదులైన మనువు పురుషుల ఔన్నత్యాన్ని ప్రతిష్టించాడు. స్త్రీలు వేదా అధ్యయనం చేయడానికి అనర్హులుగా ప్రకటించారు. ఈయుగంలో బహు భార్య తత్వం బాల్య వివాహాలు ప్రబలినాయి. అయితే సీతా సతి అనసూయ సావిత్రి దమయంతి లాంటి ఆదర్శప్రాయమైన స్త్రీలకు గౌరవం లభించింది. బౌద్ధ జైనమతాలు తొలత స్త్రీల పట్ల ఉదాసీనత చూపించాయి. బుద్ధ భగవానులు తనమతంలోకి స్త్రీలనుచేర్చుకోవడం పట్ల సుముఖంగా మొదట్లో ఉండలేదు. తర్వాత కాలంలో స్త్రీలు కూడా బౌద్ధ జైన మతాల్లో ప్రధానంగా పాల్గొన్నారు.

**స్త్రీలపాత్ర:** కాలం గడిచే కొద్దీ భారత దేశంలో స్త్రీల అంతస్తు క్షితిగతులు క్షీణించి పోయాయి. 15వ శతాబ్ది నాటికి పరిస్థితులలో కొంత మార్పు వచ్చింది. భారతీయ సమాజం మొత్తంలో పునరజీవనం కోసం ప్రయత్నాలు కొనసాగాయి. దీనితో స్త్రీల అంతస్తులు కూడాకొంత మార్పు ఏర్పడింది. భక్తి ఉద్యమం పాత్రనుఈసందర్భంగా ప్రస్తావించాలి భక్తి ఉద్యమకారులు స్త్రీ పురుషుల సమానత్వాన్ని స్త్రీలకు పురుషులతో సమాన అవకాశాన్ని కల్పించడానికి తమ తమ రచనలు కార్యక్రమంలో ప్రచారం చేశారు. పరిపాలన రంగంలో కూడా స్త్రీలు విజయవంతంగా పాల్గొన్నారు. కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రుద్రమదేవి గురించి మార్కోపోలో పేర్కొన్నాడు. ఆమె కాకుండా రజియా బేగం, నూర్జహాన్, మహిరణిసాగా, చాంద్ బీబీ, తారాబాయి, అలీయా భాయ్కర్ లాంటి స్త్రీలు రాజ్యాలేరారు. ఆ కాలంనాటి ప్రసిద్ధిగాంచిన వనితలలో జహనారా, రోషనారా, జీవున్నిసా, జిజియా బాయ్ లాంటి వారిని భారతీయ స్త్రీలకు తూరుపు తునకలుగా పేర్కొనవచ్చు.



**ఉమెన్ ఎంపవర్మెంట్:** ఎంపవర్‌మెంట్ అంటే హక్కులను పొందడం. మూర్తి మత్వం అభివృద్ధి స్వయంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ చట్టం ముందు సమానత్వం. లేకపోతే ఏ సమాజంలో అయినా సాధికారికత ఒక మిధ్య గానే నిలిచిపోతుంది. దేశాభివృద్ధికి స్త్రీల సమానత్వం ఒక మౌలిక అవసరం. స్త్రీల అంతస్తు దేశ ప్రజాస్వామీ కథను మానవ హక్కులను పాటించడానికి ఒకసూచిక. దేశ జనాభాలో సగభాగం స్త్రీలే కానీ అక్షరాస్య రేటు శ్రామిక శక్తి సహా బాగితా రేటు ఆదాయం లాంటి అంశాల్లో పురుషులతో పోలిస్తే ఎంతో వెనుకబడి ఉన్నారు. స్త్రీల సాధికారికత ప్రక్రియలో వ్యక్తిగత ధైర్యం ఆత్మవిశ్వాసం ఆత్మ మర్యాద తమను రక్షించుకోగలిగే ధైర్యం ఆర్థిక స్వాతంత్రం సామాజిక రాజకీయ సహాబాగిత వంటి అంశాలు ఇమిడి ఉంటాయి .భారత ప్రభుత్వం స్త్రీల సాధికారికత సామాజిక ఆర్థిక పురోగ అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలుపరుస్తుంది. ఈ పథకాలను గురించి విశ్లేషించడానికి ముందు భారతదేశంలో స్త్రీల అంతస్తులు తెలుసుకోవడం ముఖ్యం.

**చట్ట సభలో మహిళల అడుగులు:** భారతదేశ జనాభాలో సగంఆకాశంలో సగంఅని మహిళల పట్ల నినాదాలు మారు మోగుతున్నాయి కానీపురుషులతో పాటు సమాన అభివృద్ధిలో మహిళలు వెనుకబడి ఉన్నారు. మహిళా సంక్షేమం పట్ల రాజకీయ పార్టీల మాటలు కోటలు దాటుతున్నాయి.రాజకీయ అధికారానికి మహిళలను చిన్నచూపు చూస్తున్నారు. భారత దేశంలోని ప్రతి పార్టీ లకు మహిళల పట్లద్వంద వైఖరి మహిళలకు శాపంగా మారాయి. రాజకీయ అధికారంలో స్త్రీలకు సమాన వాటా ఇవ్వడం కోసం మహిళా రిజర్వేషన్ చట్టంతో పరిపాలనకు న్యాయ బద్ధత చేకూరుతుంది. విధాన రచనలో ప్రజాహిత కార్యక్రమాల అమలులో నాణ్యత పెరుగుతుంది.గడిచిన 78 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో కొన్ని రాజకీయ కుటుంబాలకు సంపన్న వర్గాలకే నాయకత్వ అవకాశాలు పరిమితమయ్యేవి. అలా కాకుండా విభిన్న నేపథ్యానికి చెందిన సమర్ధులకు బాధ్యతాయుతమైన స్థానంలో కి ఎదిగి వచ్చేందుకు వీలు కల్పించాలి. అందుకు రిజర్వేషన్ల ద్వారా మహిళ సాధికారిక సాధనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించే పార్టీలు ప్రజాస్వా మ్యస్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రజాస్వానిక స్ఫూర్తితో వ్యవహరించి మహిళా సాధికార తపట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. చట్టసభల్లో రిజర్వేషన్‌తో మహిళ కోటలో సీటుతోపాటు సీటు వెనుక ఉన్న అధికారం రావాలి. భర్త తండ్రి చెప్పినట్లు ఆడే మహిళలు కాకుండా తన గొంతు వినిపించే బాధ్యత పెరగాలి. వారసత్వ రాజకీయాల వెలుగులో కాకుండా సామాన్య మహిళలకు సభలోచోటు దక్కాలి. రాజకీయ చైతన్యం ప్రతి గడపకు చేరాలి. ముసుగులో ఉన్న నాయకత్వం బయటకు రావాలి. మహిళ రిజర్వేషన్లు అంటే కేవలం అవకాశాం కాదు. అది ఒక సామాజిక విప్లవంగా మారాలి. సమస్యల సంద్రంలో ఉన్న మహిళలకు చట్టసభలే ధైర్యాన్ని ఇచ్చే వేదికలు కావాలి. శ్రమ జీవుల ఆడబిడ్డలు చట్ట సభల్లో అడుగు పెట్టాలి. జనాభా లెక్కల ప్రాతిపదికన వాటా తేలాలి .మార్పు సమ సమాజ మార్పునకు వేదికగా సాగాలి. పాలనలో బహుజన మహిళ ప్రాతినిధ్యం పెరగాలి. కోటాలో ఉపకోట చేరినప్పుడే మహిళ రిజర్వేషన్ పరిపూర్ణం. అప్పుడే ప్రజాస్వామ్యం సంపూర్ణం.

**మహిళా బిల్లు:** చట్టసభలో మహిళా బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా ముద్రపడింది. ఇకనైనా పాలకులు, రాజకీయ నాయకులు, అధికార, ప్రతిపక్షాలు రాజకీయాలు పక్కన పెట్టి మహిళ రిజర్వేషన్ బిల్లును బేజషాలకు పోకుండా బిల్లును వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఆమోదిస్తే భారతదేశ నారీ లోకం శాంతిస్తుంది. అప్పుడే చట్టసభల్లో మహిళల అడుగు భారతదేశ మానవ అభివృద్ధికి ముందడుగు అవుతుందనడంలో సందేహం లేదు.



**పందిరి శ్రీనివాసులు. ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ, ఎంసీజే (జర్నలిజం) పీజీ డీసీజే (జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ.**

### తెలుగు రాష్ట్రాల నేతలకు
## కేంద్రమంత్రి అల్పాహార విందు
### హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్18(నినాదం):** తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని..త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళారిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

### నేడు గిడుగు వెంకట సీతాపతి వర్ధంతి

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడి గా భావించబడతారు గిడుగు వెంకట సీతాపతి. 1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చుయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకోగల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.

సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర



భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. " తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా – పిల్లి, రైలుబండి, ఈగా–సాలీడు మొదలైన రచనలు 1907–1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి "భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు.

పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమాలలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్....**
**9440595494**

### మహిళా బిల్లుపై
## నిరసనలకు పిలుపు
### బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం

**హైదరాబాద్, ఏప్రిల్18(నినాదం):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గృహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

# కులాలు మాయం.. కుట్రలు సాకారం!

### మండలాల వారీగా జనాభా లెక్కల్లో పాలకుల హస్తం!
### సర్వేలు ఎవరి కోసం? ఆధిపత్య వర్గాల కోసం అంకెల గారడీ.. అట్టడుగు వర్గాలకు బడ్జెట్ కోత!

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం నిర్వహించే గణాంకాలు లేదా సర్వేలు అనేవి ఆయా సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి దిక్సూచిలా ఉండాలి. ఎవరికి ఎంత వాటా దక్కాలి, ఏ ప్రాంతానికి ఎన్ని నిధులు కేటాయించాలి, ఏ వర్గానికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి అనే కీలక నిర్ణయాలకు ఈ లెక్కలే ప్రాధాన్యత వహిస్తాయి. కానీ, దురదృష్టవశాత్తు నేడు రాష్ట్రంలో జరుగుతున్న జనాభా గణనలు, కుల సర్వేలు సామాజిక న్యాయం కోసం కాకుండా, అధికారంలో ఉన్న వర్గాల ఆధిపత్యాన్ని శాశ్వతం చేయడం కోసం ఆడుతున్న కుటిల నాటకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంల మంత్రులుగా చలామణి అవుతున్న వారు తమ సామాజిక వర్గాల జనాభాను రికార్డుల్లో కావాలని ఎక్కువగా చూపిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇది కేవలం సాంకేతిక లోపమా లేక ఒక పథకం ప్రకారం జరుగుతున్న సామాజిక కుట్రనా? అనే ప్రశ్నలు నేడు ప్రతి అణగారిన సామాజిక వర్గం నుంచి వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో వేల సంఖ్యలో ఉన్న ప్రజలను కాగితం మీద మాయం చేస్తూ, లేని జనాభాను ఉన్నట్లుగా సృష్టించడం ద్వారా సామాజిక సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. పారదర్శకత లేని ఈ సర్వేలు అట్టడుగు వర్గాల గొంతు నొక్కడానికే ఉపయోగపడుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మరియు సర్వే సిబ్బంది మంత్రుల కనుసన్నల్లో పనిచేస్తూ వాస్తవాలను సమాధి చేస్తున్నారు. జనాభా ఉన్న కులాలు మాయమైపోవడం, జనాభా లేని వర్గాలు రికార్డుల్లో పెరిగిపోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటో పాలకులు చెప్పాల్సిన అవసరం ఉంది. రాజకీయ స్వార్థం కోసం అస్తిత్వ పోరాటాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఏ మండలంలో ఏ కులం వారు ఎంత ఉన్నారో అధికారికంగా వివరాలు అడిగితే ప్రభుత్వం ఎందుకు దాటవేస్తోంది? అంటే, గణాంకాలు బయటపెడితే తమ బండారం బయటపడుతుందనే భయం పాలకులను వెంటాడుతోంది. జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన అధికారాన్ని, నిధులను దొడ్డిదారిన దోచుకుంటున్న ఈ ధోరణి సామాజిక ద్రోహానికి పరాకాష్ట. ప్రభుత్వ సర్వేలు పక్షపాత రహితంగా జరగనప్పుడు, అవి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయి. ఈ అంకెల విషవలయం వల్ల భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం జరుగుతోంది. మంత్రులు తమ హోదాను వాడుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం సిగ్గుచేటు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు, ప్రభుత్వ నివేదికలకు పొంతన లేకపోవడం పాలకుల కుట్రలను స్పష్టం చేస్తోంది. ప్రజాధనంతో నిర్వహించే సర్వేలు కేవలం పాలకుల రాజకీయ లబ్ధి కోసం వాడటం ఎంతవరకు సమంజసం? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**మంత్రి పదవుల అండతో అంకెల గారడీ**

ప్రస్తుత పాలకుల తీరు చూస్తుంటే "అధికారం మాది.. లెక్కలు మావే" అన్న చందంగా ఉంది. మంత్రులు తమ ఇలాకాలో సర్వే సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి మరీ అంకెలను తారుమారు చేస్తున్నారు. ఒక మండలంలో లేదా జిల్లాలో తమ సామాజిక వర్గం జనాభా వాస్తవానికి తక్కువగా ఉన్నప్పటికీ, వారు రాజకీయంగా బలంగా ఉన్నారనే భ్రమను కల్పించడానికి జనాభాను పెంచి చూపుతున్నారు. ఇలా జనాభా పెరగడం వెనుక స్పష్టమైన రాజకీయ వ్యూహం ఉంది. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు తమ వర్గానికి ఎక్కువ సీట్లు దక్కించుకోవడం, బడ్జెట్ కేటాయింపుల్లో తమ కులపోళ్లకే ఎక్కువ వాటా మళ్లించుకోవడం ఈ కుట్రలోని ప్రధాన ఉద్దేశ్యం. అధికారం శాశ్వతం చేసుకోవడం కోసం లేని జనాభాను కాగితం మీద సృష్టించడం ప్రజాతీర్పును అవమానించడమే.

**నాయక పోడు తెగ ఉనికిపై గొడ్డలిపెట్టు**

ఈ అంకెల గారడీకి నిలువెత్తు సాక్ష్యం 'నాయక పోడు' తెగ పరిస్థితి. రాష్ట్రంలోని దాదాపు 8 జిల్లాల్లో, ప్రతి మండలంలోనూ ఈ తెగ జనాభా విస్తరించి ఉన్నప్పటికీ, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వారి ఉనికి నామమాత్రంగానే కనిపిస్తోంది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు, అధికారులు నిద్రపోతున్నారా లేక రెవెన్యూ యంత్రాంగం ఉద్దేశపూర్వకంగానే వీరిని విస్మరిస్తోందా? క్షేత్రస్థాయిలో వేల సంఖ్యలో ఉన్న నాయక పోడులను సాధారణ వర్గాల్లో కలపడం ద్వారా లేదా అసలు లెక్కల్లోకి తీసుకోకపోవడం ద్వారా వారి అస్తిత్వాన్ని ప్రభుత్వం ఖూనీ చేస్తోంది. ముదిరాజ్, మున్నూరు కాపు, గౌడ వంటి అత్యధిక జనాభా కలిగిన కులాల పరిస్థితి కూడా ఇదే. గ్రామాల్లో గడప గడపకూ తిరిగితే వారి జనాభా ఎంత ఉందో అర్థమవుతుంది, కానీ ప్రభుత్వ రిపోర్టులువచ్చేసరికి ఈకులాలసంఖ్య ఆవిరైపోతోంది.

**1981 నాటి లెక్కలు - పాలకుల వైఫల్యాలు**

1981 సర్వేను ప్రామాణికంగా తీసుకుంటే, అప్పట్లో ఉన్న ఎస్టీ తెగలు ఇప్పుడు అనూహ్యంగా తగ్గిపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనం. సామాజికంగా ఎదగాల్సిన తెగలు రికార్డుల నుంచి మాయం కావడం వెనుక పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు, ఏ ప్రాతిపదికన కొన్ని అధికార వర్గాల జనాభా విపరీతంగా పెరిగిపోయింది? ఆ జనాభా ఎక్కడి నుంచి పుట్టుకొచ్చింది? కేవలం కాగితం మీద అంకెలు మార్చడం ద్వారా ఒక సామాజిక వర్గాన్ని బలవంతులుగా చూపించే ప్రయత్నం సాగుతోంది. ఇది కేవలం అంకెల తప్పు కాదు, సామాజిక సమతుల్యతను దెబ్బతీసే అక్షర దాడి. మంత్రులు తమ హోదాను వాడుకుని వ్యవస్థలను మేనేజ్ చేయడం అత్యంత గర్హనీయం.

**వ్యూహాత్మక నిర్లక్ష్యం - సామాజిక అన్యాయం**

ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొన్ని కులాలను బలహీనపరిచేలా ఈ గణాంకాలను రూపొందిస్తోంది. జనాభా నిష్పత్తి ప్రకారం దక్కాల్సిన రిజర్వేషన్లు, విద్య మరియు ఉద్యోగ అవకాశాలు ఈ తప్పుడు లెక్కల వల్ల అణగారిన వర్గాలకు అందకుండా పోతున్నాయి. బడ్జెట్ కేటాయింపుల్లో కేవలం జనాభా ఎక్కువగా చూయించుకున్న వర్గాలకే పెద్దపీట వేస్తూ, అట్టడుగు వర్గాలకు నామమాత్రపు నిధులతో సరిపెడుతున్నారు. ఇది పాలకుల పక్షపాత వైఖరికి పరాకాష్ట.

**ప్రజలే బుద్ధి చెప్పాలి**

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అంకెలతో ఆడుకుంటూ జనాభాను మాయం చేస్తున్న పాలకుల తీరును సమాజం గమనిస్తూనే ఉంది. మంత్రుల హోదాలో ఉండి, సొంత సామాజిక వర్గ ప్రయోజనాల కోసం ప్రభుత్వ వ్యవస్థలను, సర్వేలను వాడుకోవడం సిగ్గుచేటు. నాయక పోడు వంటి తెగలను, వెనుకబడిన కులాలను లెక్కల నుంచి తొలగించి, ఆధిపత్య వర్గాలను మెజారిటీగా చూపే ఈ కుట్రను ప్రజలు తిప్పికొట్టాలి. వాస్తవ జనాభా లెక్కలు బయటకు రానంత వరకు, మండలాల వారీగా కుల గణనను పారదర్శకంగా నిర్వహించనంత వరకు ఈ ప్రభుత్వ సర్వేలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు. అణగారిన వర్గాల ఉనికిని కాగితాల మీద మాయం చేస్తున్న ఈ అరాచక పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి. సామాజిక న్యాయం అనేది కేవలం నినాదాలకు పరిమితం కాకుండా, గణాంకాల్లోనూ ప్రతిబింబించాలి.



**-వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

# ఇంట్లోనే తాజా వెల్లుల్లిని పండించవచ్చు!

**మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది.**

ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి. సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది.



ఇప్పుడు బాటిల్‌లో మట్టి, కంపోస్ట్ మిశ్రమాన్ని బాటిల్‌లో నింపాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. రెబ్బ మొన (ౡాశీఱఅ్‌వస వఅఁ) పైకి ఉండేలా చూస్తూ, 1-2 సెంటీమీటర్ల లోతులో మట్టిలో నాటాలి.



నాటిన తర్వాత కొద్దిగా నీటిని చిలకరించాలి. ఈ బాటిల్‌ను రోజుకు కనీసం 4-6 గంటల ఎండ తగిలే చోట (బాల్కనీ లేదా కిటికీ దగ్గర) ఉంచాలి. మట్టి ఎండిపోయినప్పుడు మాత్రమే నీరు పోయాలి. ఎక్కువ నీరు పోస్తే వెల్లుల్లి కుళ్ళిపోయే ప్రమాదం ఉంది. నాటిన కొన్ని వారాల్లోనే ఆకులు పెరుగుతాయి. ఇవి 6 అంగుళాల పొడవు ఉన్నప్పుడు కోసి కూరలు, చట్నీల్లో వాడుకోవచ్చు. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆకులు పసుపు రంగులోకి మారి ఎండిపోవడం ప్రారంభించినప్పుడు (సుమారు 4-5 నెలల తర్వాత), వెల్లుల్లి గడ్డలు సిద్ధమయ్యాయని అర్థం. అప్పుడు వాటిని జాగ్రత్తగా బయటకు తీసి నీడలో ఆరబెట్టుకోవాలి. ఇలా రీసైక్లింగ్, గార్డెనింగ్ కలయికతో ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లి పెంచడం అనేది ఒక గొప్ప లైఫ్ హ్యాక్. ఇది మీ వంటగది అవసరాలను తీర్చడమే కాకుండా, పర్యావరణానికి మేలు చేస్తూ మీ ఇంట్లో పచ్చదనాన్ని కూడా నింపుతుంది.

---

హనుమాన్ శోభాయాత్రను

## విజయవంతం చేయాలి

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్..
మే 5న నిర్వహించేందుకు ఏర్పాట్లు..



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో మే 5వ తేదీన నిర్వహించే హనుమాన్ శోభయాత్రను విజయవం తం చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మే 5 న హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు గాను రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులు, యువకులు 20 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో హిందూ సేవాసమితి వారు బ్రదర్స్ టీమ్ వారితో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, కౌన్సిలర్స్,మాజీ కౌన్సిలర్స్,మాజీ ప్రజా ప్రతినిధులు, హిందూ బంధువులు,యువకులు పట్టణ ప్రజలు అందరూ హాజరై ఇట్టి శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ , కౌన్సిలర్లు, చింతల శ్రీనివాస్, పోల్నేని అజయ్, మంద రాజేష్,ఎర్రవెల్లి సంపత్ రావు,ఆకుల రాజేందర్, సాయి రామ్, తిరుపతి రెడ్డి, రమేష్,రాము తిరుపతి, ప్రవీణ్, సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

---


# హిందూత్వానికి వెలుగునిస్తారా... గాలికి వదిలేస్తారా...?!

భారతీయ సనాతన ధర్మంలో దైవ స్వరూపాలపై సాగుతున్న ఈ తాత్విక యుద్ధం ఇప్పుడు ఒక కొత్త మలుపు తిరిగింది. హిందూ సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దేవదేవుడు శివుడి ఉనికిని ప్రశ్నించడం లేదా తక్కువ చేసి మాట్లాడటం అనేది కేవలం ఒక వ్యక్తిగత అభిప్రాయం కాదని, అది కోట్లాది మంది భక్తుల మనోభావాలపై దాడి అని ధూప దీప నైవేద్య అర్చక సంఘ ప్రతినిధి శీర్లవంచ కృష్ణమాచర్యులు ఘాటుగా స్పందించారు. ఆధ్యాత్మికత ముసుగులో ఒక దైవాన్ని ద్వేషిస్తూ, రాజకీయాల్లో వేల కోట్ల ధనాన్ని పోగుచేసుకోవడం ధర్మానికి వెలుగునిస్తుందా లేక చీడపురుగులా లోపల నుండే వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందా? అన్న ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. శివుడు స్మశానవాసి అని చిన్న జీయర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, లింగధారణ చేసిన భక్తుల శరీరాలు స్మశానంతో సమానమా? అని ప్రశ్నించడం ద్వారా ఈ వివాదంలోని తీవ్రతను ఆయన ఎత్తిచూపారు. ఇది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య ఘర్షణ కాదు, హిందూత్వ ఐక్యతను దెబ్బతీసే ధోరణులపై జరుగుతున్న ఒక చైతన్య పోరాటం.

ఈ వివాదంలో కేవలం భావోద్వేగాలే కాకుండా, లోతైన ధర్మశాస్త్ర చర్చ చోటుచేసుకుంది. కృష్ణమాచర్యులు ప్రధానంగా 'వజ్రసూచి' ఉపనిషత్తును ఉటంకిస్తూ, బ్రాహ్మణత్వం అనేది కేవలం జన్మ వల్ల లేదా వేషధారణ వల్ల వచ్చేది కాదని, అది గుణకర్మల ఆధారితమని వాదించారు. పురాణాలలోని వశిష్ఠుడు, పరాశరుడు, వ్యాసుడి జన్మ వృత్తాంతాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం బ్రాహ్మణులుగా చలామణి అవుతున్న వారు తమ జన్మ రహస్యాలను విస్మరించి ఇతరులను కించపరచడం హాస్యాస్పదమని నిలదీశారు. విశ్వకర్మ వంశస్థులు పురుష సూక్తం ప్రకారం పరమాత్మ ముఖం నుండి ఉద్భవించిన దేవ బ్రాహ్మణులని, బృహస్పతి మరియు విశ్వరూపాచార్యులు తమ వంశానికి చెందినవారనే చారిత్రక ఆధారాలను ఆయన తెరపైకి తెచ్చారు. ఏ వర్ణాన్ని తక్కువ చేసి చూసినా అది సనాతన ధర్మ మూలాలకే గొడ్డలి పెట్టు అని, సనాతన బ్రాహ్మణత్వంపై గుత్తాధిపత్యం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేస్తూ, శాస్త్రీయ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

ఆధ్యాత్మిక గరువులు నేడు దైవ జ్ఞానం కంటే ధనార్జనకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆదిశంకరాచార్యుల వంటి మహానుభావులు లక్షల కోట్ల సంపదను సృష్టించే శక్తి ఉన్నా ఏమీ ఆశించకుండా ధర్మ రక్షణ కోసం వెళ్లారని, కానీ నేటి కాలంలో వేల కోట్లు వెనకేసుకొని ధన మతంతో మాట్లాడుతున్న వారు సమాజానికి ఏ విధంగా మార్గదర్శకులవుతారని కృష్ణమాచర్యులు ప్రశ్నించారు. గతంలో ఏడుకొండల స్వామి ఉనికిని లేదా పవిత్రతను కించపరిచిన వారు ఏ విధంగా కనుమరుగయ్యారో గుర్తు చేస్తూ, శివద్వేషం చేసే వారికి కూడా కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు. దైవ జ్ఞానం కలిగిన వారు సర్వవ్యాపి అయిన శివుడిని ద్వేషించడం సాధ్యం కాదని, నేనే దేవుడిని అనుకునే అహంకారం ఆధ్యాత్మిక పతనాన్ని సూచిస్తుందని విశ్లేషించారు. స్మశానానికి వెళ్లకుండా ఈ భూమిపై ఎవరైనా ఉండగలరా అని ప్రశ్నిస్తూ, జీయర్ స్వామి తార్కికతలోని లోపాలను ఎండగట్టారు.

ఆధ్యాత్మిక పీఠాలపై ఉన్నవారు ఇతర వర్గాలను, దైవ స్వరూపాలను కించపరచడం వల్ల హిందూ మతంలోని అంతర్గత విభేదాలు బయటపడి బలహీనపడతాయని హెచ్చరించాల్సిన అవసరం ఉంది. కేవలం వృత్తి ఆధారంగా ఏర్పడిన పేర్లను అడ్డుపెట్టుకొని కొందరు అగ్రవర్ణ అహంకారాన్ని ప్రదర్శించడం ధర్మ విరుద్ధమని కృష్ణమాచర్యులు చేసిన సవాల్ ఇప్పుడు మేధావులను ఆలోచింపజేస్తోంది. హిందూత్వానికి వెలుగునివ్వాల్సిన వారు చీడపురుగులుగా మారకుండా ఉండాలంటే, అగ్రపీఠాలు సమతుల్యతను, సర్వ దైవ సమానత్వాన్ని పాటించడం అనివార్యం. నిరూపణలు, ఉపనిషత్ ఆధారిత చర్చలు మాత్రమే ఈ గందరగోళానికి శాశ్వత పరిష్కారాన్ని చూపగలవు. సృష్టికర్త అయిన విశ్వకర్మ సంతానంగా తాము ఈ చర్చకు ఎక్కడైనా సిద్ధమని చెప్పడం ద్వారా, ఈ వివాదం మున్ముందు మరిన్ని శాస్త్రీయ సత్యాలను వెలుగులోకి తెచ్చే అవకాశం కనిపిస్తోంది.




- ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్
ఫ్రీలాన్స్
9440287170

---


# జీవపరిణామ సిద్ధాంతకర్త డార్విన్

**డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు అయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి - అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 -- ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.**


డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్‌బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జ్‌లో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు. వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది.



చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీద జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823-1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు.



ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క




మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునె అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది.

పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ. ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం.

చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితే కొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494**

---

# ప్రతి నెలా రూ.9,250 ఆదాయం..!

## ఈ పోస్ట్ ఆఫీస్ పథకంలో ఒక్కసారి డిపాజిట్ చేస్తే చాలు..

**స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులకు దూరంగా ఎటువంటి రిస్క్ లేకుండా ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందాలనుకుంటే పోస్ట్ ఆఫీస్ వారి 'నెలవారీ ఆదాయ పథకం' ఒక అద్భుతమైన ఎంపిక. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు 7.4% వార్షిక వడ్డీ రేటుతో ప్రతి నెలా రూ.9,250 వరకు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. 5 సంవత్సరాల కాలపరిమితి పూర్తయిన తర్వాత మీ మొత్తం పెట్టుబడి సురక్షితంగా తిరిగి అందుకోవచ్చు.**



మీరు ఎటువంటి రిస్క్ లేకుండా ప్రతి నెలా స్థిరమైన ఆదాయం పొందాలనుకుంటే పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ అకౌంట్ (POMIS) మీకు ఖచ్చితంగా సరిపోతుంది. ప్రభుత్వం 7.4% ఆకర్షణీయమైన వార్షిక వడ్డీ రేటును అందిస్తోంది. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే స్టాక్ మార్కెట్ పెరిగినా లేదా తగ్గినా, మీ ఆదాయంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ప్రభుత్వ హామీతో మీ పెట్టుబడి 100% సురక్షితంగా ఉంటుంది.

మీరు మీ జీవిత భాగస్వామితో లేదా మరెవరితోనైనా కలిసి ఒక జాయింట్ ఖాతా తెరిచి, ఇద్దరూ కలిసి రూ.15 లక్షలు జమ చేస్తే, 7.4% వడ్డీ రేటుతో వార్షిక వడ్డీ రూ.1,11,000 అవుతుంది. ఈ మొత్తాన్ని 12 నెలలుగా విభజిస్తే, ప్రతి నెలా మీ ఖాతాలో రూ.9,250 జమ అవుతుంది. మరోవైపు మీరు కేవలం రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు సంవత్సరానికి రూ.66,600 వడ్డీ లభిస్తుంది.


ఈ పథకంలో మీరు మీ డబ్బును 5 సంవత్సరాల పాటు డిపాజిట్ చేయాలి. కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు - 5 సంవత్సరాల కాలం పూర్తయిన తర్వాత మీ పెట్టుబడి (మూలధనం) పూర్తిగా సురక్షితంగా తిరిగి పొందవచ్చు. ఆ తర్వాత మీరు కావాలనుకుంటే ఈ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు లేదా అదే పథకంలో మళ్లీ పెట్టుబడి పెట్టి మీ నెలవారీ ఆదాయాన్ని కొనసాగించవచ్చు.

ఈ పథకం సురక్షితమైన పెట్టుబడిని కోరుకునే ప్రతి భారతీయుడి కోసం ఉద్దేశించినది. దీనిలో మీరు ఒకే ఖాతాను తెరవవచ్చు. గరిష్టంగా 3 మంది కలిసి ఉమ్మడి ఖాతాను కూడా నిర్వహించవచ్చు. ఇంతే కాకుండా, మీ ఇంట్లో 10 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఉంటే, తల్లిదండ్రులు కూడా వారి పేరు మీద ఖాతా తెరిచి వారి భవిష్యత్తు కోసం పొదుపు చేయడం ప్రారంభించవచ్చు. ఖాతా తెరవడం చాలా సులభమైన ప్రక్రియ. ఇందుకోసం మీరు మీ సమీపంలోని పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లి అక్కడ జనరల్ సేవింగ్స్ ఖాతాను తెరవాలి. కొత్త ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్ తప్పనిసరి అని గుర్తుంచుకోండి.

---

అక్షయ తృతీయ స్పెషల్.. ?

## 50 వేల వరకు ఆఫర్లతో ఓలా సోనా వీకెండ్



అక్షయ తృతీయ సందర్భంగా ప్రముఖ విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ 'ఓలా సోనా వీకెండ్' ను ప్రకటించింది. తమ పోర్ట్‌ఫోలియోలోని అన్ని వాహనాలపై రూ.50 వేల వరకు డిస్కౌంట్‌ను అందిస్తోంది. కొత్త వాహనాల కొనుగోలుపై రూ.40 వేల వరకు ప్రయోజనాలతో పాటు బ్యాంకు ఆఫ్ బరోడా, స్కాపియా ఫెడరల్, యస్ బ్యాంకు, ఐడీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డు వినియోగదారులకు రూ.10 వేల అదనపు డిస్కౌంట్ అందిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. ఆఫర్లు ఈ శని, ఆదివారం మాత్రమే అందుబాటులో ఉంటాయి.

**ఆఫర్లలో భాగంగా..**



జెన్ 3 ఎస్1 ఎక్స్ X (2kWh), రోడ్‌స్టర్ ఎక్స్ (2.5 kWh) విద్యుత్ వాహనాల ప్రారంభ ధర రూ.49,999 గా ప్రకటించింది. Roadster X+ 9.1 kWh విద్యుత్ బైక్‌పై ఏకంగా రూ.50 వేల డిస్కౌంట్ ప్రకటించింది. దీంతో ఈ వాహనం రూ.1,39,999 కే పొందొచ్చు. అంతేకాకుండా ఈ ఆఫర్లలో కొనుగోలు చేసిన వాహనాలకు 8 ఏళ్ల పాటు బ్యాటరీ వారెంటీని అందిస్తామని ప్రకటించింది. ఈ రెండు రోజుల్లో వాహనాలు కొనుగోలు చేసిన వారిలో లక్కీ డ్రా విజేతకు ఓలా సోనా స్పెషల్ ఎడిషన్‌ను బహుమతిగా అందిస్తామని ప్రకటించింది. 4680 భారత్ సెల్‌తో రూపొందించిన రోడ్‌స్టర్ శం 9.1 కొనుగోలు గడువును పొడిగించింది.

---

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.. డీఏ పెంపు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది (ణూ ఎఅవెవ). దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రెండు శాతం పెంపు నిర్ణయంతో బేసిక్ పేలో డీఏ షేర్ మరింత పెరగనుంది. ఈ



పెంపు 2026 జనవరి ఒకటి నుంచి వర్తిస్తుంది. అలాగే 50.46 లక్షల మంది ఉద్యోగులు, 68.27 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ఖజానాపై రూ.6,791 కోట్ల అదనపు భారం పడనుంది.

అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా కలిగిన నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

---

నినాదం మార్కెట్

## 18శాతం పెరిగిన కాగ్నిజెంట్ సీఈఓ వేతనం




ప్రముఖ ఐటీ సేవల కంపెనీ కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ 2025 ఆర్థిక సంవత్సరంలో 10.7 మిలియన్ డాలర్ల వేతనాన్ని అందుకున్నారు. అమెరికాకు చెందిన స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఈ విషయాన్ని కంపెనీ వెల్లడించింది. 2024తో పోలిస్తే ఆయన వేతనం 18 శాతం పెరగడం గమనార్హం. వాస్తవానికి సీఈఓ రవికుమార్‌కు ఇవ్వాల్సిన వేతనం 19 మిలియన్ డాలర్లు మాత్రమే. కానీ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఆయన వేతనాన్ని 21.5 మిలియన్ డాలర్లుగా కాగ్నిజెంట్ పేర్కొంది. స్టాక్ యూనిట్ల రూపంలోనే అధిక వేతనాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో కంపెనీ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకున్నదాని ఆధారంగా ఈ మొత్తం సర్దుబాటు అవుతుంది. కాగా, 2024తో పోలిస్తే ఆయన మూల వేతనం 8% పెరిగి 1.3 మిలియన్ డాలర్లకు చేరింది. పరిమిత స్టాక్ అవార్డు కింద 4.99 మిలియన్ డాలర్లు, వార్షిక నగదు ప్రోత్సాహం ద్వారా 4.99 మిలియన్ డాలర్ల వేతనాన్ని కంపెనీ అందించింది. ప్రముఖ టెక్ సంస్థ ఇన్ఫోసిస్‌లో సుదీర్ఘకాలం పనిచేసిన తర్వాత 2023లో రవికుమార్ కాగ్నిజెంట్‌లో చేరారు. గతేడాది కాగ్నిజెంట్ ఆదాయం 19.7 బిలియన్ డాలర్ల నుంచి 21.1 బిలియన్ డాలర్లుకు చేరింది. ఈ ఏడాదిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రంగంలో అగ్రగామిగా ఎదగాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.



## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**సిద్దిపేట ఏప్రిల్ 18(నినాదం) :** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ దృశ్యం ఎంతో ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అందంగా అలంకరించిన స్టాళ్లలో ప్రదర్శిస్తూ, పెద్దలకు వాటి ప్రత్యేకతలు, పోషక విలువలు గురించి వివరించారు. పిల్లల ఉత్సాహం, వారి చురుకుదనం అక్కడి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాళ్ళపల్లి భీమయ్య గౌడ్ , ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉంద్రాళ్ళ తిరుపతి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవేణి ,ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బొప్పెన లలిత,ఉపాధ్యాయులు శ్రీనివాస్ , శిరీష,హరీష,మరియు పిల్లల తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. సర్పంచ్ విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలించి అభినందనలు తెలిపారు.

## ముదిరాజ్‌ల హక్కుల సాధనకై పాదయాత్ర




**కొడంగల్, ఏప్రిల్18 (నినాదం) :** ముదిరాజ్ ల హక్కుల సాధన కై కొడంగల్ నుండి రాష్ట్ర రాజధాని హైద రాబాద్ వరకు పాదయాత్ర చేపట్టినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పుష్పలత ముదిరాజ్ అన్నారు. శనివారం కొడంగల్ లని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పాదయాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముదిరాజ్ ల ప్రధానమైన డిమాండ్ బిసి డి నుండి ఏ కి మార్చాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు ముదిరాజ్ లను డి నుండి ఏ కి మార్చుతామన్నారనీ అమలు చేయడం లేదని ఆరోపించారు.ఏళ్ల తరబడి బిసి లు విద్య, ఉద్యోగ, రాజకీయాల లో వెనకబాటుకు గురువుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రశ్నిస్తేనే హక్కులు సాధిస్తామని, ముదిరాజ్ లందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.గతంలో అనేకమార్లు వాగ్దానమిచ్చిన ముఖ్యమంత్రి కి కనువిప్పు కలిగేందుకే, ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గం కేంద్రం నుండి పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ పాదయాత్ర జాతీయ రహదారి163 మీదుగా సాగుతూ, హైదరాబాద్ లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్,నెల్లి రాములు ముదిరాజ్, సాయిలు ముదిరాజ్, వెంకటయ్య ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీరింగ్‌లో అహ్మద్ మిన్హాజుద్దీన్‌కు పీహెచ్.డీ



**పటాన్చెరు, ఏప్రిల్ 18(నినాదం) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి అహ్మద్ మిన్హాజుద్దీన్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సిమెంటు, సూక్ష్మ కంకరకు పాక్షిక ప్రత్యామ్నాయాలుగా వ్యవసాయ-పారిశ్రామిక వ్యర్థాలను చేర్చిన సుస్థిర కాంక్రీటుపై ఒక అధ్యయనం' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరిజిత్ సాహా శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ అహ్మద్ మిన్హాజుద్దీన్ అధ్యయనం, కాంక్రీటులో శుద్ధి చేయని చెరకు పిప్పి బూడిద (యు టి-ఎస్ సి వి ఏ), వ్యర్థ గ్రానైట్ పొడి (డబ్లు జి పి) వినియోగాన్ని అన్వేషించడం ద్వారా పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ యొక్క తీవ్రమైన సవాలును పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ పరిశోధన ఎం25 గ్రేడ్ కాంక్రీట్ లో సిమెంటు, ఫైన్ అగ్రిగేటుకు పాక్షిక ప్రత్యామ్నాయాలుగా వాటి ప్రభావాన్ని సమగ్ర యాంత్రిక, మన్నిక, సూక్ష్మ నిర్మాణ విశ్లేషణల ద్వారా మూల్యాంకనం చేస్తుందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు 15 శాతం యు టీ-ఎస్ఈబిఏ, 30 డబ్లుజిపి ల ఉత్తమ మిశ్రమాన్ని గుర్తించాయని తెలిపారు. ఇది మెరుగైన బలం, మన్నిక, పర్యావరణ హితంగా ఉంటుందన్నారు. ఈ అధ్యయనం, డంపింగ్ యార్డుల భారాన్ని తగ్గించి, సహజ వనరులను పరిరక్షించే ఒక ఆచరణీయమైన, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాన్ని వెలుగులోకి తెస్తోందని వివరించారు. డాక్టర్ అహ్మద్ మిన్హాజుద్దీన్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రమేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్ చేకూరి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా

## చేర్యాలలో అవగాహన సదస్సు



**సంగారెడ్డి బ్యూరో , ఏప్రిల్ 17 (నినాదం):** అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14న ప్రారంభమైన విషయం అందరికీ వితమే. ఈ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం కంది మండల పరిధిలోని చర్యాల గ్రామంలో బాలాజీ ప్లాస్టిక్ ప్రొడక్షన్స్ కర్మాగారంలో కార్మికులకు అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందు జాగ్రత్త చర్యలుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారు సూచించారు. అలాగే కార్మికులు అడిగిన సందేహాలకు సిబ్బంది చక్కని సమాధానాలు చెప్పడంతో పాటు నిర్వహణపై అగ్నిమాపక పరికరాల వినియోగంపై డెమోను ప్రదర్శించారు . ఈ అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కర్మాగారం కార్మికులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వడియారం శివారులో రెండు బైకులు ఢీ

### ఒకరు మృతి, ఒకరికి గాయాలు







**చేగుంట, ఏప్రిల్ 17 (నినాదం):** చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో జి కే ఆర్ కంపెనీ సమీపంలో రోడ్డుపైన రెండు బైకులు ఢీకొనగా, కామారం పెద్దతండకు చెందిన, మూడవత్ కుమార్, తండ్రి పిన్యా, వయసు 30 సం.లు అక్కడికక్కడే, చనిపోయినాడు. మరో బైకు వ్యక్తికి గాయాలు కాగా, తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు అని తెలిపారు అదేవిధంగా చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

# నగరానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్.

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి లోని నందనవనం కాలనీలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా శివారు ప్రాంతాలలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా వెలుస్తున్న కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామని, రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామన్నారు. అంతకముందు స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం (మరకత)



అభయాంజనేయ స్వామి దేవాలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందనవనం కాలనీ వాసులు మోహన్, సురేష్, రాజశేఖర్, మహేష్, కిషోర్,



నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, సుజాత, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సతీష్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


## మహిళా బిల్లును అడ్డుకుంటున్నది ప్రతిపక్షాలు

### బీజేపీ నాయకురాలు శ్రీదేవి



**వికారాబాద్, ఏప్రిల్17 (నినాదం):** మహిళలకు రాజకీయాలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన మహిళా బిల్లును పాస్ కాకుండా ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.శ్రీదేవి ఆరోపించారు. శనివారం ఆమె మీడియాతో మాటా ్లడుతూ, భారతీయ జనతా పార్టీ ఎబి వాజపేయి ఉన్నప్పటి నుంచి రాజకీయాలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నం చేస్తుందని చెప్పారు. అప్పుడు కూడా ప్రతిపక్షాలు అడ్డుకున్నా యని, ఇప్పుడు కూడా వారి వారసులు మళ్లీ అడ్డుకు న్నారని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళా బిల్లును అడ్డుకుని, జాతీయ విపత్తును అడ్డుకున్నామని పేర్కొనడం సిగ్గు చేటన్నారు. ఎంఐఎం, కమ్యూనిస్టులు, బిఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ మహిళా లోకం సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతుందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు మరోక్కసారి పునరాలోచన చేసి మహిళా బిల్లు పాస్ అయ్యేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ముత్యం ప్రవీణ్‌కు ఘనంగా నివాళులు



**కొల్చారం, ఏప్రిల్18 (నినాదం) :** ఈనెల ఏడో తారీఖున అనారోగ్యంతో మృతి చెందిన కొల్చారం మండల కేంద్రానికి చెందిన ముత్యం ప్రవీణ్ దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

గతంలో నర్సాపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పనిచేసిన సందర్భంలో వారి ఆధ్వర్యంలో కొల్చారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసి రాజకీయ ఓనమాలు నేర్చుకోవడం జరిగింది పట్టి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈరోజు మన మధ్యన లేకున్నా ముత్యం ప్రవీణ్ అన్న కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎప్పుడు గుర్తుంటాయని కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటదని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ఒక ప్రకటనలో తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కొడిపల్లి గ్రామ సర్పంచ్ కోదండం కృష్ణ గౌడ్ అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ గజిని మెదక్ వ్యాపారం వేత కరణ్ గుప్తా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ప్రతిపక్షనాయకుల నిరసన

**వికారాబాద్, ఏప్రిల్ 18(నినాదం):** ప్రతిపక్ష నాయకులు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితర నాయకులు మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు విషయంలో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలోనేనా లేక ముందస్తు చర్యల్లో భాగమో కానీ శనివారం మొత్తానికి వికారాబాద్ జిల్లా కేంద్రంలో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎట్టకేలకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వికారాబాద్ డిసిఎంఎస్ కార్యాలయం ప్రాంగణంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఈ సందర్భంగా ప్రభుత్వం మొక్క జొన్నలకు మద్దతు ధర క్వింటలకు 2,400 రూపా యలు నిర్ణయించడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్లో మంచి ధరకు తమ పంటను విక్రయించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాధం సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ హీరేకర్ రాకేష్, చిగుళ్లపల్లి రమేష్, డీ సీ ఎం ఎస్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, ఏ ఎం సీ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రజల నిర్ణయమే ఫైనల్..

**అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు..**

**అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము**

**ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్**



**అమీన్ పూర్, ఏప్రిల్ 18,(నినాదం):** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**చేర్యాల,ఏప్రిల్ 18 (నినాదం) :** మహిళల అభ్యున్నతికి, సాధికారత కోసం 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెడితే కాంగ్రెస్ మరియు ఇండీ కూటమి నేతలు అందరూ కలిసి మహిళా బిల్లును అడ్డుకుని బిల్లు పాస్ కాకుండా ద్రోహం చేయడాన్ని నిరసిస్తూ చేర్యాల మండల కేంద్రము లో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున పార్లమెంట్ సాక్షిగా మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించింది అని తెలిపారు.మహిళలకు కాంగ్రెస్ పార్టీ నమ్మక ద్రోహం చేసింది అని,ధేశ చరిత్ర లో నిన్నటి రోజు బ్లాక్ డే అని అని తెలిపారు.చట్ట సభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుని మహిళాలోకానికి తీవ్ర అన్యాయం చేసింది అని, వెంటనే కాంగ్రెస్ పార్టీ మరియు ఇండీ కూటమి నేతలు క్షమాపణలు చెప్పాలని కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ గత కొన్ని రోజులుగా 33శాతం మహిళా మహిళా బిల్లు ను అమోదింపజేసి మహిళలను చట్ట సభల్లో అడుగు పెట్టించి నారీశక్తి ని భారత్ అభివృద్ధి లో భాగస్వాములు చేయడానికి ప్రయత్నాలు చేస్తుంటే మహిళల అభివృద్ధి ని ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ మరియు ఇండీ కూటమి నేతలు మహిళా బిల్లును అడ్డుకుని తాము మహిళా ద్రోహులమని మరో సారి నిరూపించుకున్నారని తెలిపారు.మహిళా లోకం మొత్తం ఏకమై కాంగ్రెస్ పార్టీ ని దేశంలో లేకుండా తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ నర మహేందర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు బూరు సురేష్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు, సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి , మన్నె సత్యవర్ధన్,ఎస్సి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం సురేందర్ , నరసింహులు,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ది లింగం, కలకుంట్ల మనీష్, బాల్ రెడ్డి, ఎండి షాదుల్లా, సీనియర్ నాయకులు ఉట్లపెల్లి సురేష్, మండల ఉపాధ్యక్షులు బయ్యార యాదగిరి, ఉత్కం భానుచందర్, ఆవుల సందీప్, పట్టణ ఎస్సి అధ్యక్షులు ముస్తాల శ్రీనివాస్ ,కేతోజి చంద్రకాంత్, గోపాల్ రెడ్డి,మంకీ బాత్ మండల కన్వీనర్ గుంటి రాములు, కేతోజి సాయికుమార్, పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ల వితరణ : బీజేపీ నాయకుడి చొరవ

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 18 (నినాదం):** ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉపశమనం కలిగించేందుకు బిజెపి నాయకులు ముందుకు రావడం అభినందనీయం. రాజేంద్రనగర్ పరిధిలోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో శనివారం బీజేపీ నాయకులు గుడిసె యాదయ్య అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అంగన్‌వాడీ కేంద్రంలో చదివే చిన్నారి విద్యా ర్థులకు ఉక్కపోత నుండి ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఎలక్ట్రికల్ ఫ్యాన్లను పంపిణీ చేసినట్లు యాదయ్య తెలిపారు.రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు కేవలం అధికారానికే పరిమితం కాకుండా, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి అక్కడ చదువుకునే పేద విద్యార్థులకు సహాయం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి రమేష్ (అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు),పంబాల రాజు (నేషనల్ అంబేద్కర్ సేవా సంఘం రాజేంద్రనగర్ ఇంచార్జ్),వెంకటేష్ (సీనియర్



పాత్రికేయులు)శివకుమార్ సాదు, గొడుగు సంజీవ (రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు) అంగన్‌వాడీ టీచర్లు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి.. దోమల నివారణను అరికట్టండి

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో లక్ష్యాలను సాధించండి**

**జవహర్ నగర్ డివిజన్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం**

**కీసర డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత**




**జవహర్ నగర్, ఏప్రిల్ 18 (నినాదం):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి.... తద్వారా దోమల నివారణను అరికట్టవచ్చునని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల లక్ష్యాలను అనుకున్న మేర సాధించ వచ్చునని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కీసర సర్కిల్ పరిధిలో విజయవంతం చేయాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ డ్వాక్రా భవనంలో శనివారం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎంటమాలజీ వింగ్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా దోమకాటు వ్యాధులపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత హాజరై మాట్లాడుతూ దోమకాటు వ్యాధులపై అవగాహనతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రత్యేకంగా ప్రజలకు ప్రత్యక్ష అనుభవాల పద్ధతి ద్వారా దోమల నివారణ కార్యక్రమాలను ప్రజలకు సిబ్బందిచే చేసి చూపెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో సరైన అవగాహనతోటే పరిసరాలను మన చుట్టుపక్కన ఉన్నటువంటి ఆవరణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. దోమల నివారణకు పరిసర ప్రాంతాలను సాధ్యమైనంతవరకు పరిశుభ్రంగా ఉంచుతూ మురికి నీటిని నిల్వ ఉంచకుండా ప్రత్యేక రసాయనాలతో పిచికారి చేసి దోమలను తరిమికొట్ట వచ్చునని తెలిపారు. దోమల నివారణకు దోమతెరలు వంటి సాధనాలు ఉపయోగించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చును తెలిపారు. మున్సిపల్ పరిధిలో శుభ్రత పరిశుభ్రత నియమాలను పాటించి ప్రజలు స్వచ్ఛంద అవగాహనతో ముందుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రవేశపెట్టిందని ఈ ప్రణాళిక ద్వారా ప్రజలు పరిసరాలపై అవగాహనతో పాటు, వీధి దీపాల పర్యవేక్షణ, మురుగునీటి పారుదల వంటి నివారణ, తద్వారా దోమల నివారణకు ప్రత్యేక అవసరాల కార్యక్రమాల ద్వారా నివారించవచ్చునని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో శానిటేషన్ తదితర విభాగాలు తమ వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ సంతోష్, అనిల్, భాస్కర్, తిరుపతి, రాజు, శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సందీప్, మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎంటమాలజీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ

**కీసర, ఏప్రిల్ 18, (నినాదం) :** కీసర మండల కేంద్రంలో 33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ఇండికూటమిని వ్యతిరేకిస్తూ, నల్ల బ్యాచ్లు ధరించి కీసర మండల అధ్యక్షుడు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా సెక్రెటరీ బోడా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు దొబ్బల శ్రీశైలం, కొల్కురి నాగేష్, మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజ్, ఎల్ఐసి సత్యం, పొట్ట ఆంజనేయులు, కోల మల్లేష్ యాదవ్, అన్నోజిగూడ మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, భూత్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఆంజనేయులు, చంద్రమౌళి, పండుగ మురళి, కోల శ్రీనివాస్ యాదవ్, చిక్కుడు సత్యనారాయణ, దుర్గం బాలరాజ్, దుర్గం వేణు, బత్తుల చందర్, భక్తుల కుమార్, నాగార్జున తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# 'టఫ్' నాయకులను అరెస్టు చేయడం హేయం

**ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గం అధ్యక్షులు జెకె**



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఎంతోమంది అమరులయ్యారని మరి కొంతమంది పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం గడిపారని అలాంటి వారిని స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి జీవితాలు మారుతాయి అని ఆశలు పెట్టుకున్న తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోకపోవడం దుర్మా ర్గమైన చర్య అని టఫ్ హుజరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు జెకె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల భూమి. పెన్షన్.. సంక్షేమ బోర్డు లాంటి హామీలను ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి విషయం మరిచిపోయి ఉద్యమకారులను పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై ఏ లాంటి స్పష్టత లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకో కుండా కాలయాపన చేస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమార స్వామి ఆధ్వర్యంలో వందలాది మంది ఉద్యమకారులు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం చేపట్టగా ఉద్యమకారుల ఫోరం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం దుర్మార్గపు చర్య అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీ దెబ్బలు తుపాకి తూటాలు ధర్నాలు రాస్తారోకోలు ఎన్నో కార్యక్రమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళు ఇప్పటికీ కన్నీరు పెట్టుకోవడం ఈ ప్రభుత్వాలకు శుభసూచకం కాదని ఇకనైనా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాలయాపన లేకుండా తక్షణమే ఉద్యమకారులకు 250 గజాల భూమి పెన్షన్ మరియు వెల్ఫేర్ బోర్డ్ విషయమై విధివిధానాలను ప్రకటిస్తూ కమిటీ వేయాలని జెకె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ మాయమాటలకు కాలం చెల్లింది

**-హుస్నాబాద్ కార్యకర్తల సభలో వినోద్ కుమార్, సతీష్‌కుమార్ ధ్వజం**






**హుస్నాబాద్, ఏప్రిల్ 18 (నినాదం);-** హుస్నాబాద్ శివారులోని శుభం గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ప్రజలకు మొండిచేయి చూపిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడి మున్సిపాలిటీని గెలుచుకున్నారని ఆరోపించారు. నూతనంగా గెలిచిన బీఆర్ఎస్ సర్పంచులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలనపై రెండున్నర ఏళ్లలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య అతిథి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎద్దేవా చేశారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తామనడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. అలాగే తెలంగాణ-ఆంధ్ర విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, నియోజకవర్గం నుంచి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ ప్రజాప్రతి నిధులు, మండల ఇన్చార్జీలు, యువజన, మహిళా విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రం

# ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం):** రాష్ట్రంలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఆ కేంద్రాలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారుల బృందం. జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ మంజూరు కాగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ,డి సి హెచ్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం లో డయాలసిస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలు, తగినంత స్థలం,గదులు, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల కిడ్నీ రోగులకు ఊరట దక్కడంతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దగ్గరలోనే డయాలసిస్ సేవలను వినియోగించు కోవచ్చునని అలాగే పరిశీలనలో భాగంగా లేబర్ రూము ను,వార్డులను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ కృష్ణ ప్రసాద్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం):** పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలపై తమకు చిత్తశుద్ధి లేదని నిరూపించారని ఇల్లంతకుంట బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. శనివారంఇల్లందకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లుకు అడ్డు తగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే అని దుయ్యబట్టారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసింది. బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు,కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్,కంకణాల సురేందర్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షులు గుడికందుల పావని, చిట్ల పావని, చింతల ఐలయ్య, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు ఏనుగు సురేందర్ రెడ్డి, సోమిడి సురేందర్, తుపాకుల సతీష్, ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్, రావుల విజయ్ బాబు, దేవునూరి లచ్చన్న,మేకల మురళి, దుర్శెట్టి ఓంకార్, రావుల అశోక్, శనిగరపు శ్రవణ్, మర్రి చుక్కాల్ రెడ్డి,ఇంగ్లే రమేష్, చదువు సాయిరెడ్డి పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ మహిళా కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డికి ఘన సన్మానం



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం):** శాతవాహన విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక మండలి సభ్యునిగా వి. రవీందర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆల్ఫోర్స్ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల ప్రతినిధులు, కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొని ఆయనను అభినందించారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు, నాయకత్వం పట్ల ప్రసంశలు వ్యక్తం చేశారు. వక్తలు మాట్లాడుతూ, ఈ నియామకం కళాశాలకు గర్వకారణమని, ఆయన అనుభవం విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. రవీందర్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, విశ్వవిద్యాలయానికి నాణ్యతా ప్రమాణాల గుర్తింపు సాధనకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, సమగ్ర అభివృద్ధి తన లక్ష్యాలని చెప్పారు. తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది.

## అంధులు, బధిరుల ఆశ్రమ పాఠశాలల స్థాపనలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం):** అంధులు, బధిరుల కోసం ఆశ్రమ పాఠశాలలను మంజూరు చేసి, వాటి నిర్మాణానికి చర్యలు తీసుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందని టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కరీంనగర్ మండలం రేకుర్తి గ్రామంలో ఈ పాఠశాలల కోసం భూమి కేటాయించబడిందన్నారు. ఆ సమయంలో ఆర్థిక మంత్రిగా ఉన్న పూసపాటి అశోక్ గజపతిరాజు పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, సుద్దాల దేవయ్యతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ, జిల్లా పరిపాలన, విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం అంధుల ఆశ్రమ పాఠశాలలో సుమారు 100 మంది, బధిరుల ఆశ్రమ పాఠశాలలో 130 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తిస్తూ పార్టీకి మద్దతు ఇస్తున్నారని వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాగుల బాలా గౌడ్, రొడ్డ శ్రీనివాస్, లోంక భాస్కర శర్మ, రొడ్డ శ్రీధర్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో అందరికీ న్యాయం

**బాధిత కుటుంబానికి పరిహారం**

**గ్రామాభివృద్ధికి రూ.30 లక్షలు మంత్రి లక్ష్మణ్‌కుమార్**



**ధర్మపురి ఏప్రిల్ 18 ( నినాదం):** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గటికే చిన్నయ్య మూడు సంవత్స రాల క్రితం విద్యు త్ షాక్‌తో మృతి చెందిన ఘటనలో, ఆయన కుటుంబానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రూ.5 లక్షల పరిహార చెక్కును అందజేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పరిహార చెక్కు తిరిగి వెళ్లిన విషయాన్ని గ్రామ సర్పంచ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రి చిన్నయ్య భార్య గటిక అమ్మాయికి రాయపట్నం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చెక్కును అందించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడం తమ బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, రైతుల అవసరాలు, ఐకేపీ సెంటర్ కోసం స్థల సేకరణ అంశాలను గ్రామ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు

## మహిళా బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ

# బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**మహిళా బిల్లుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు : రాజు**



**జమ్మికుంట, ఏప్రి ల్ 18 (నినాదం):** మహిళా బిల్లు పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని 33 శాతం రిజర్వేషన్ పై పార్లమెం టులో బిజెపి బిల్లు ప్రవేశపెట్టగా దానిని వ్యతిరేకించి మహిళ రిజర్వే షన్ బిల్లును అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అని జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సం దర్భంగా కొలకాని రాజు మాట్లాడు తూపార్లమెంటులో కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వే షన్ 33% బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవడాన్ని హేయమైన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి కాంగ్రెస్ పార్టీకి మహిళలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూప మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోక పోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని తెలిపారు. ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకు లను హెచ్చరించారు. ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పూల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, పూల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ పాల్గొన్నారు

## 110 మంది రైతులకు కూరగాయల సాగు పనిముట్ల పంపిణీ



**హుస్నాబాద్, అక్కన్నపేట ఏప్రిల్ 18 (నినాదం);-** రైతుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో కపూర్ నాయక్ తండాలో కూరగాయల సాగు పనిముట్ల యూనిట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మాలోతు మణి కనుకయ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 110 మంది రైతులకు ఈ యూనిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి రైతులు కూరగాయల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక డిమాండ్ ఉన్న పంటలను ఎంచుకోవడం ద్వారా తక్కువ సమయంలోనే లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపడం వల్ల భూసారంతో పాటు ప్రజల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడి దిగుబడులు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి బాలాజీ, పంచాయతీ కార్యదర్శి అశోక్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, ఉపసర్పంచ్ గంగ్యా మరియు రైతులు పాల్గొన్నారు

## జూనియర్ సివిల్ కోర్టుకు శాశ్వత భవనం కోరిన బార్ అసోసియేషన్

**ధర్మపురి ఏప్రిల్ 18( నినాదం ):** ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శనివారం కోరుట్లలో అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుకా యారా ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురి జూనియర్ సివిల్ కోర్టుకు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, ధర్మపురి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామడుగు రాజేష్, ఐఎల్‌పీఎ జిల్లా కార్యదర్శి జాజాల రమేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బందెల రమేష్, ఉపాధ్యక్షుడు మామిడల శ్రీకాంత్ కుమార్, ఎక్స్ అఫిషియో మెంబర్ అలుక వినోద్ కుమార్, ట్రెజరర్ గూడ జితేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఒరగంటి చంద్రశేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కస్తూరి శరత్ కుమార్, సీనియర్ ఈసీ మెంబర్ రౌతు రాజేష్, బత్తిని ఇంద్రకరణ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీనవేన ఐలయ్య సమాజ ఉన్నతికి పాటుపడాలి



**ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే**


**పదవి విరమణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, ఎంఈఓ**

**రిటైర్మెంట్ పొందుతున్న ఐలయ్యకు ఘన సన్మానం**

**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం):** ఉద్యోగ జీవితంలో ఉద్యోగ పదవీ విరమణ అనేది తప్పనిసరి ఉంటుందని రిటైర్మెంట్ తర్వాత సమాజ ఉన్నతికి, సమాజాభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బీనవేన ఐలయ్య పదవి విరమణ సందర్భంగా పదవీ విరమణ వేడుకలు సమావేశము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న ఐలయ్యను ముఖ్య అతిథులు శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ,ఎంఈఓ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుండి వివిధ పాఠశాలలో ఐలయ్య నిబద్ధతో, క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తూ వందలాది మందిని డాక్టర్లు ఇంజనీర్లుగా వివిధ రంగాలలో గెజిటెడ్ ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన ఘనత ఐలయ్యకే దక్కుతుందని వారు కొనియాడారు. ఐలయ్య ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, చాలా కష్టపడి స్వయం కృషితో ఉన్నత చదు వులు చదివి ఉద్యోగాన్ని సంపాదించి, ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శప్రా యులుగా నిలవడం చాలా గర్వకారణ మని వారు కొనియాడారు. విద్యార్థుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉన్నత విద్యను సాధించి, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన నిష్ఠ, క్రమశిక్షణ, సహృదయత ప్రతి ఒక్కరికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. ఐలయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఐలయ్య తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తన సేవా కాలంలో సహకరించిన సహచరులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని ఆకాంక్షించారు. పదవి విరమణ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు బాధపడుతూ ఏడవడంతో పలువురిని కంటతడి పెట్టించాయి. విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసి డిఎం రవీంద్రనాథ్, సూపర్ అండ్ సూపర్ ఇండెంట్ నసిరుద్దీన్, సూపర్డెంట్ ట్రాఫిక్ సారయ్య, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ టి రాజయ్య, కే డి సి ప్రొఫెసర్ ఎం రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు, తిప్పారపు శ్రీనివాస్, వీర్ల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ప్రయాణికులకు శుభవార్త

**కరీంనగర్ తిరుపతి ట్రైన్ వారానికి నాలుగు రోజులు**



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం) :** తిరుపతి వెళ్లే ప్రయాణికులకు రైల్వే శాఖ శుభవార్త తెలిపిం ది. కరీంనగర్ నుండి తిరు పతికి ఇకపై వారానికి నాలు గు రోజులు ట్రైన్ అందు బాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే శాఖ అధికారులు తెలి పారు. ఇకనుండి గురువా రం, శుక్రవారం, శనివారం, ఆదివారం వరుసగా నాలుగు రోజులపాటు ఈ ట్రైన్ నడుస్తుందని ఇది ప్రయాణికులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో సూచించారు. ఇది రెగ్యులర్ గా నడుస్తుందని కోరుట్ల జగిత్యాల కరీంనగర్ పెద్దపల్లి జమ్మికుంట స్టేషన్లో ఆగుతుందని వారు పేర్కొన్నారు.

## లివర్ సమస్యలకు ఆల్కహాల్ మాత్రమే కారణం కాదు

**-జాగ్రత్తలు పాటిస్తే లివర్ వ్యాధులను నివారించవచ్చని మెడికవర్ వైద్యుల సూచనలు**




కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం ) ప్రజల్లో లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్ వల్లనే వస్తాయనే అపోహ ఉందని, అయితే అనేక కారణాలతో లివర్ దెబ్బతింటుందని వైద్యులు తెలిపారు. ప్రపంచ లివర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నియమితంగా మద్యం సేవించడం వల్ల లివర్ నెమ్మదిగా దెబ్బతింటుందని, కల్తీ ఆహారం మరియు నూనెలు కూడా ప్రమాదాన్ని పెంచుతాయని చెప్పారు. కోవిడ్ తర్వాత చిన్న సమస్యలకైనా చాలా మంది తరచూ పారాసిటమాల్ మాత్రలు తీసుకుంటున్నారని, అధిక మోతాదులో ఈ మందులు వాడితే లివర్‌పై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. వైద్యుల సూచన లేకుండా దీర్ఘకాలంగా ఏ మందులు వాడినా హానికరమని సూచించారు. నిరంతర అలసట, కండరాల నొప్పులు, తల తిరగడం, గుండెదడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కడుపు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా లివర్ ఆరోగ్యాన్ని కూడా రక్షించవచ్చని తెలిపారు. ఒబెసిటీ కారణంగా ఫ్యాటి లివర్ సమస్యలు పెరుగుతున్నాయని, దీనికి చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు. చెట్ల మందులు, నమ్మకాలపై ఆధారపడకుండా వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు. వ్యాధిని ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్యమని వెల్లడించారు. లివర్ శరీరంలో కీలకమైన అవయవమని, దాన్ని సంరక్షించుకోవడం ఆరోగ్యకర జీవనానికి అవసరమని వైద్యులు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్తీషియా డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందం్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థులకు అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో పతకాలు

**-భవిష్యత్‌కు బలమైన పునాది డా. వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం) :** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశా లలో అంతర్జాతీయ గణిత ఒ లింపియాడ్‌లో ప్రతిభ కనబ ర్చిన విద్యార్థులను అభినంది స్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజ రైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణితం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అన్ని పోటీ పరీక్షల్లో గణితానికి ముఖ్య స్థానముందని, చిన్న వయసులోనే దానిపై పట్టు సాధించేందుకు పాఠశాలలో నిపుణ ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో పాఠశాలకు చెందిన జతిన్ సిద్దార్థ (4వ తరగతి), డి. సింద్రశ్రీ (6వ తరగతి), క్రిషిక్ ప్రిన్స్ (7వ తరగతి), నడిపెల్లి సహార్ష (9వ తరగతి), శివ స్మరణ్ రెడ్డి (9వ తరగతి) పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించారు. విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజానికి హెచ్‌పివి టీకా కీలకం



**కమలాపూర్ ఏప్రిల్ 18 (నినాదం):** భవిష్యత్ లో క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ఎచ్ పి వి వాక్సినేషన్ కీలక పాత్ర పోషిస్తుందని హనుమకొండ జిల్లా వైద్యాధికారి డా అప్పయ్య అన్నారు. శనివారం కమలాపూర్ కస్తూరిబా బాలికల పాఠశాలలో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎచ్ పి వి వాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. బాలికలకు ఎచ్ పి వి వాక్సినేషన్ వేశారు. జిల్లా వైద్యాధికారి డా అప్పయ్య క్యాంపును పర్యవేక్షించారు. అనంతరం ఆయన విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14నుండి 15 ఏళ్ల లోపు వయస్సు గల బాలికలు ఈ టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని అన్నారు. ఈ టీకా పై అపోహలు వద్దని టీకా పూర్తిగా సురక్షితమని, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత , పౌష్టికాహారం ప్రాముఖ్యతను ఆయన విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన,స్టాఫ్ నర్స్ లు ప్రమీల, రజిత, టీబీ నోడల్ అధికారి ప్రభాకర్ ,పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు యాజమాన్యాలకు జరిగిన చర్చలు విఫలం



**అమరచింత, ఏప్రిల్ 18, (నినాదం):** నూతన వేతన ఒప్పందం కోసం బీడీ కార్మికుల ప్రతినిధులు యాజమాన్యాలకు మధ్య జరిగిన ఒప్పంద చర్చలు వాయిదా పడినట్లు కార్మిక సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఏప్రిల్ నుండి ఇచ్చే కొత్త కూలీ కోసం మహబూబ్ నగర్ హిమాలయ రెస్టారెంట్ లో బీడీ కార్మిక యాజమాన్యం, సంఘ నాయకుల మధ్య జరిగిన చర్చలో కొత్త కూలీ ప్రతి రెండు సంవత్సరాల ఒక్కసారి పెంచుతున్న సందర్భంగా ఈ సారి కూడా పెంచాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా బీడీ కూలీ రేట్లు పెంచాలని యాజమాన్యాన్ని సంఘాల ప్రతినిధులు కోరారు. కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని యాజమాన్యం ముందు ఉంచారు. మొదటి దఫా చర్చలో సానుకూలంగా జరగకపోవడంతో మే రెండవ తేదీకి వాయిదా పడ్డాయని ప్రతినిధులు తెలిపారు. యాజమాన్యం తరపున రెడ్డి బీడీ ఫ్యాక్టరీ విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వసీం సెట్ లు పాల్గొన్నారు. కార్మిక సంఘాల తరపున కె. సూర్యం, ఎండీ మహిమూద్, జేన్ దేవదానం, పి అరుణ్ కుమార్, కొండన్న, కోళ్ళ వెంకటన్న, సి రాజు,వేణుగోపాల్, శ్యాంసుందర్, ఖలీల్, అబ్రహం, ప్రభుదాసు, యాదగిరి, బాలరాజు, నర్సిములు, గణేష్, ఇజ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన సర్వే బృందానికి శిక్షణ



**మునగాల, ఏప్రిల్ 18(నినాదం):** 2026, 2027 సంవత్సరంలో రెండు దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన సర్వే సందర్భంగా నేడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల వ్యాప్తంగా జనగణన సర్వే నిర్వహించనున్న సర్వే బృందానికి నేటి నుండి ఆరు రోజులు రోజుల పాటు నిర్వహించనున్నశిక్షణా కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ సరిత నేడు ప్రారంభించారు, దీనిలో భాగంగా మొదటి విడత శిక్షణ శిబిరానికి నేడు 45 మంది హాజరు కాగా, రెండవ విడత శిక్షణ శిబిరం బుధవారం నుండి ప్రారంభం కానున్నదని, రెండవ విడత శిక్షణా శిబిరానికి 44 మంది హాజరుకానున్నారని తహసిల్దార్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామారావు, శిక్షణ (ట్రైనర్స్) ఎన్ కోటేశ్వరరావు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించాలి

**రైస్‌మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దు**

**రాష్ట్ర వ్యవసాయ, సంక్షేమ కమిషనర్ చైర్మన్ కోదండ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 18(నినాదం):** రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు ,ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు . వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు . అధికారులు,ప్రజా ప్రతినిధులు,మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున ప్రతి సంవత్సరం సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 లక్షలు ఎకరాలలో బత్తాయి పండించగా, అది ఇప్పుడు 40 వేల ఎకరాలకు పడిపోయిందని, తిరిగి బత్తాయి పండించాలని,రైతులు సంఘటితంగా ఉండేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయాలని, రైతు ఎప్పుడు ఒంటరివాడిగా ఉండకూడదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి, చంద్రశేఖర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్, రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

# సొంత స్థలంపై దౌర్జన్యం!

**న్యాయం చేయాలంటూ బాధితుడి విజ్ఞప్తి**



**కోదాడ,ఏప్రిల్ 18(నినాదం):** తమ సొంత స్థలం పైకి అనంతగిరి మండలానికి చెందిన అధికార పార్టీ నాయకులు వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని కోదాడ పట్టణానికి చెందిన మెకానిక్ వేముల శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో రోధిస్తూ వెల్లడించారు. కోదాడ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సర్వేనెంబర్ 552 లో 152 గజాల స్థలం 2008లో గఫూర్ మేస్త్రి వద్ద కొనుగోలు చేశానని స్థలం డాక్యుమెంట్లను చూపించారు. గత 50 ఏళ్లుగా లింకు డాక్యుమెంట్లు తో బ్యాంకు రుణాలు కూడా తీసుకున్నానని ఆయన పేర్కొన్నారు. కాగా తన స్థలం వెనకాల ఉన్న ఈ నాయకులు తమ ప్లాట్లకు మరింత ధర రావాలని దురుద్దేశంతో దారి పేరుతో కబ్జాకు యత్నిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. గత మూడు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయం నుండి జెసిబిలను తెప్పించి తన స్థలంలో ఉన్న డబ్బాలను తొలగించారని వెల్లడించారు. కాగా తనకున్న ఆధారాలతో హైకోర్టును ఆశ్రయించగా తన స్థలం వద్దకు వచ్చేందుకు హక్కు లేదని ఇచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ను విలేకరుల సమావేశంలో చూపించారు. మున్సిపల్ కమిషనర్ కు సైతం ఇంజక్షన్ ఆర్డర్ ను అందజేశానన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు వద్దని మున్సిపాలిటీ అనుమతితో బిల్డింగ్ పర్మిషన్ తీసుకొని శాశ్వత కట్టడాలు చేసుకోవాలని సూచించినట్టు తెలిపారు. గతంలో బిఆర్ఎస్ హయాంలో కబ్జాలు చేసిన వారే మళ్లీ నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి కబ్జాలకు ఒడిగాడుతున్నారు.

**బాధితుడికి మద్దతుగా వార్డు నాయకుడు**

25 వ వార్డు నాయకుడు సయ్యద్ బాబా వేముల శ్రీనివాస్ సొంత స్థలంపై లకారానికి చెందిన బుర్ర పుల్లారెడ్డి,నరసింహారెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంట ఉండి కబ్జాలకు పాల్పడ్డారని మళ్ళీ వాళ్లే ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తిరిగి కబ్జాలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం వేముల శ్రీనివాస్ కు మద్దతుగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థలానికి కావలసిన అన్ని డాక్యుమెంట్లు ఉన్న వారి స్వార్థం కోసం రెక్కల కష్టంపై బతికే శ్రీనివాస్ ను అన్యాయం చేయాలని చూస్తున్నారని ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు ఆ స్థలం కావాల్సి వస్తే మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లిస్తే ఇస్తామని తెలిపారు. దౌర్జన్యాలకు ఒడిగడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు



**నూతనకల్, ఏప్రిల్ 18 (నినాదం):** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో లారీల కొరత లేకుండా చూడాలని తెలిపారు. కొనుగోలు పూర్తి చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి మిల్లులకు తరలించి రైతు ఖాతాలో నగదు జమ అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జనగణన 2027 శిక్షణ కార్యక్రమంలో పాల్గొని హౌస్ లిస్టింగ్ చేయవలసి ఉన్నందున ఏ ఒక్క గృహము కూడా వదిలి పెట్టకుండా సీఎంఎంఎస్ మొబైల్ అప్లికేషన్ పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి జానయ్య,సర్పంచ్ మల్లికార్జున్, కృష్ణనాయక్ తదితర అధికారులు,నాయకులు, పాల్గొన్నారు.

## బాల్యవివాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలి

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18(నినాదం):** బాల్యవివాహాలు అరికట్టాలని, బాలికలపై వేధింపులు జరగకుండా ప్రజలను చైతన్య పర్చాల్సిన అవసర ముందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కలెక్టర్ మేజిస్టేట్, జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశాల మేరకు స్థానిక సబ్ కలెక్టరేట్ లో సబ్ కలెక్టర్ అమిత్, ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత, దామరాచర్ల ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ బాల్య వివాహాలు అక్రమ దత్తత, ఫోక్సో చట్టాల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. 18 ఏళ్ల లోపు చేస్తే చట్ట రీత్యా నేరమవుతుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ దామరచర్ల పీఓ ఎన్.చంద్రకళ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ అధికారులు వెంకన్న, రమణి మహేష్, సూపర్వైజర్స్ హేమాదేవి, నాగమణి, వాణి, టీ.కవిత పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నూతనకల్, ఏప్రిల్ 18 (నినాదం) :** మండల కేంద్రంలో నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్స్,గోల్డ్ మెడల్స్ ను కరస్పాండెంట్ మారగాని వెంకట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా పిల్లల్ని సైతం ఆట,పాట,మాటల్లో తర్ఫీదు ఇవ్వాలనే సంకల్పంతోని ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే కృషి పట్టుదల అవసరమని దానికి తోడు తల్లిదండ్రులకు తోడ్పాటు ఉండాలని పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరి గౌడ్,వెంకట్,నారాయణ,రామన్న, మతిన్,వెంకట్, మధుసూదన్, సౌమ్య,ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, హేమలత, తల్లిదండ్రులు, విద్యార్థులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ర్యాంకులు సాధించిన రావూస్ కళాశాల విద్యార్థులు

**• బిజెపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని రావుస్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా శనివారం బిజెపి నాయకులు ర్యాంకులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. 2026 ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించారు. సినియర్ ఎంపీసీ లో హసిత శ్రీ 996/1000, బైపిసి లో గీతాంజలి 994/1000, జూనియర్ విభాగంలో ఎంపీసీ లో లావణ్య 468/470, ఎంపీసీ లో ప్రణయ్ తేజ 468/470, 467/470, 467/470, 467/470, బైపిసి లో 438/440, ఎంఇసీ లో చార్లెస్ 496/500 మార్కులు సాధించి కళాశాలకు వన్నెతెచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కోమ్ము శ్రీనివాస్, నక్క మహేష్, గోపినాథ్ ఆచార్య, చిన్న రాయుడు, పవన్, శివ, కళాశాల ప్రిన్సిపాల్ ఇ.రామ్ కుమార్, యాజమాన్య సభ్యులు కోండ శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, పి. అమరేంధర్ రెడ్డి, బి.రమేష్ రెడ్డి లు ఉన్నారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 26వ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల నిర్వహణపై హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ వారం రోజులపాటు ప్రతిరోజు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అన్ని జిల్లాల్లో వ్యవసాయ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను పక్కాగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన ఏప్రిల్ 20న జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ పరిధిలోని వసతిగృహాల ప్రిన్సిపల్స్, వార్డెన్లకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు. జిల్లా అధికారులు అందరూ సంక్షేమ వసతి గృహాలను సందర్శించి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, సిపిఓ హరికృష్ణ, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, ఇతర సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులు పోషకాహారం తీసుకుంటేనే..

## సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారు

**పోషణ పక్వాడ్ కార్యక్రమంలో సర్పంచ్ రామలింగయ్య**



**మునుగోడు, ఏప్రిల్ 18 (నినాదం):** మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటూనే సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని చిన్నారులలో పోషకాహార లోపం రాకుండా జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. చిన్నారుల తల్లుల చేత పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకూడదని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తినాలని సూచించారు. ఈ కార్యక్రమానికి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం నాగమణి, ఉపసర్పంచ్ మందుల అంజయ్య, గ్రామ సెక్రెటరీ. ఎస్ శ్రీనివాస్ ప్రాథమిక ఉప కేంద్ర వైద్య అధికారి అయేషా కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అయేషా మాట్లాడుతూ, పోషణ విలువలతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను తినాలని, జంక్ ఫుడ్స్ కు అలవాటు పడవద్దని ప్రోటీన్ విటమిన్స్ ఉండే ఆహారాన్ని తినాలని సూచించారు. గర్భిని స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని సూపర్వైజర్ ఎం నాగమణి మాట్లాడారు. కార్యక్రమానికి అంగన్వాడి టీచర్లు బి అండాలు, సిహెచ్ సుజాత, కే యాదమ్మ, ఆశలు సుజాత, రాణి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**ఎస్సై జయన్న**



**అమరచింత, ఏప్రిల్ 18, (నినాదం):** రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆత్మకూరు ఎస్సై వి. జయన్న అన్నారు. శనివారం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటాయని దానివల్ల ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా వాహనాలు నడపాలని అలాగే పాదాచారులను గౌరవించి సురక్షితంగా వెళ్లాలన్నారు. అరైవ్ అలైవ్ పై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు దానివల్ల విలువైన ప్రాణమే పోతుందన్నారు. సెల్ ఫోన్ పోతే మళ్ళీ కొనుక్కోవచ్చు కానీ ప్రాణం పోతే తిరిగి తీసుకురాలేమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై జయన్న సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హరికృష్ణ, తిరుపతి, సత్యం, చంద్రకళ, పుష్పలత పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం) :** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఎంపిసి మొదటి సంవత్సరంలో అఫ్సా ఖైరన్ 470 మార్కులకు గాను 459మార్కులు సాధించింది. ఎంపిసి రెండవ సంవత్సరంలో సాయిదా అతియా మహమూది 1000 మార్కులకు గాను 916 మార్కులు సాధించింది. సిఈసి రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 843 మార్కులు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చదువులోనే కాకుండా విద్యార్థులు పరిసరాలు, సమాజం, కుటుంబం పట్ల అవగాహన కల్పించుకొని సమాజ అభివృద్ధికి తోడుపడుతూ పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. నిరంజన్ రెడ్డి స్వయంగా స్వీట్స్ పంచి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాజియా బేగం, అబ్దుల్ రెహ్మాన్, నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, బండారు కృష్ణ, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, స్టార్ రహీమ్, అస్లాం, మాధవ్ రెడ్డి, వెంకట్ సాగర్, మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, అలీమ్, తోట శ్రీను ఉన్నారు.

# రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్

## జగిత్యాల సభను అడ్డుకోవడానికే సీఎం మేడిగడ్డ పర్యటన

### కేసీఆర్ సభ అంటే రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుంది: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

### మేడడిగడ్డ బారేజీను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు కోల్పోతున్న నమ్మకాన్ని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బారేజీని శనివారం టిఆర్ఎస్ నాయకుల బృందం సందర్శించింది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు బారేజీ కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటన వెనుక ఉన్న ఆంతర్యం ఎంటో ప్రజలకు తెలపాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద అనేక ఆరోపణలు చేసిన గద్దె ను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు సంవత్సరాల్లో లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ మీటింగ్ అంటే వెన్నులో వణుకు పడుతుందని, గతంలో కూడా కేసీఆర్ నల్గొండ మీటింగ్ పెడితే భయంతో ఆ రోజు రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టిండని విమర్శించారు. ఇప్పుడు సీఎం మేడిగడ్డ రివ్యూ పేరిట కేసీఆర్ జగిత్యాల సభ విజయవంతం కావోద్దు అనే దురుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. బృహత్తర ఉద్దేశంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద కుట్ర చేసి కేసీఆర్ బధనం చెయ్యాలనే ఇన్ని రోజులు కాలయాపన చేసారని మాజీ మంత్రి అన్నారు. మేడిగడ్డ నుండి నీటిని



నిల్వ చేయకుండా కిందకు పంపింది కాంగ్రెస్ నాయకుల ఇసుక రవాణా గురించి అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో SRSP శ్రీరాం ప్రాజెక్ట్ కు మహారాష్ట్ర నుండి చుక్క నీరు రాకుండా మహారాష్ట్రలో అక్రమంగా 10 ప్రాజెక్టులు కడితే తెలంగాణ ఎడారిగా మారింది నిజం కాదా అని నిలదీశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ కుంగతే రెండు రోజులు NDSA వచ్చి హడావుడి చేసిందని, కుంగిపోయిన మేడిగడ్డ పిల్లర్ పనులు తామే స్వయంగా స్వంత ఖర్చులతో పూర్తి చేస్తామని యల్ & టీ కంపెనీ ముందుకు వస్తే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే తెలంగాణలో ఎగిరేది బిఆర్ఎస్ జండానే అని దయాకర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటికొండ రాజయ్య, మాజీ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆరురి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి , శంకర్ నాయక్, మాజీ ఎంపి మాలోత్ కవిత, మాజీ జెడ్పి ఛైర్మన్లు గండ్ర జ్యోతి, జక్కు శ్రీ హర్షిణి, మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## లైవ్లీ హుడ్ ఇంక్లూజివ్ ప్రోగ్రాంకు గట్టు మండలం ఎంపిక

### ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 18 (నినాదం)** ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న పలువురు లబ్ధిదారుల నూతన గృహాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఒకేసారి పెద్ద ఎత్తున గృహప్రవేశాలు చేసుకోవడం సంతోషంగా ఉందని, ఇండ్లు లేని వారికి కూడా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి ముందు మరుగుదొడ్లను నిర్మించుకొని, వినియోగించుకుంటున్నందుకు అభినందనలు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. తెలంగాణ లైవ్లీ హుడ్ ఇంక్లూజివ్ ప్రోగ్రాంకు గట్టు మండలం ఎంపికవడంతో అత్యంత వెనుకబడ్డ 15 గ్రామాలను ఎంపిక చేసి, ఒక్కో గ్రామంలో 25 కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు సమన్వయకర్తల సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. షుగర్, బీపీ వ్యాధులు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను చక్కగా చదివించి ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తోడ్పడాలని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాల సేవలను చిన్నారులు, గర్భిణీ, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వెనకబడ్డ ఈ గ్రామంలో ఒకప్పుడు తాటాకు గుడిసెలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లతో పక్కా గృహాలు నిర్మించుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. బ్రతుకుతెరువు కోసం వలస పోయే పరిస్థితులను రూపుమాపి ప్రజలు సొంతంగా తమ కాళ్లపై నిలబడేలా ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులు ఐక్యమత్యంగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అభిలషించారు.

ఈ కార్యక్రమంలో గద్వాల మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంతు, గ్రామ సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ రేణుక, హౌసింగ్ డిఈ కాశీనాథ్, తహసిల్దారు విజయ్ కుమార్, ఎంపీడీవో చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట విజయవంతం చేయాలి

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 18 (నినాదం)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో శనివారం జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం కూడా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మల్దకల్ జడ్పీహెచ్ఎస్ పీఎం శ్రీ పాఠశాలగా గుర్తింపు పొందినందున ఇక్కడ ప్రవేశాలు



పొందే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లభ్యత ప్రాంతాల నుంచి రవాణాకు అనుమతులు ఇవ్వాలి

## జిల్లాలో మరో పది ఇసుక రీచ్ ల ఏర్పాటు.... డీఎల్ ఎస్ సీ సమావేశంలో కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 18, (నినాదం):** జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఇసుక రీచ్ లతో పాటు అదనంగా ఇసుక లభ్యత గల మరో పది రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక మన వాహనం ద్వారా రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మన ఇసుక మన వాహనం ద్వారా ప్రస్తుతం జిల్లాలోని వర్కూరు పరిధిలోని నాలుగు రీచ్ లతో పాటు ఉట్కూర్ మండలంలోనీ నాగిరెడ్డి పల్లి రీచ్ ల నుంచి ఇసుకను తరలించేందుకు ఆన్ లైన్ అనుమతులు జారీ చేస్తున్నామని, ఇకపై జిల్లాలో గుర్తించిన మరో పది ఇసుక రీచ్ ల నుంచి కూడా రవాణాను ఆన్ లైన్ అనుమతులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆయా రీచ్ లకు కే ఏం ఎల్ మ్యాపింగ్ చేసి రెవెన్యూ, మైనింగ్,భూగర్భ జల వనరుల శాఖ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేసి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అమ్మి కుంట, నేరేడు గాం, సంగం బండ, మిశ్రిఫా, రాకొండ( చెక్ డ్యాం) పరిధిలోనూ ఇసుక లభ్యత, రవాణా పై అధికారులు క్షేత్ర సాయి పరిశీలన చేయాలన్నారు. గతంలో 21 రీచ్ లు ఉండగా, ఇప్పుడు నాలుగైదు రీచ్ లనే గుర్తించడం ఏమిటని, కనీసం 18 రీచ్ ల నుంచి మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు గుర్తించిన పది రీచ్ లకు సంబంధించి ఆయా శాఖల అధికారుల నివేదికలు క్లియర్ గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ ప్రశ్నించారు. మరోసారి ఆయా రీచ్ లను అధికారులు జాయింట్ ఇన్స్ పెక్షన్ చేసి పూర్తి స్థాయి నివేదికను పది రోజులలో ఇవ్వాలన్నారు. కాగా కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో మన రాష్ట్ర పరిధి





ముగింపు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదే నెలలో మరోసారి నిర్వహించే డీ ఎల్ ఎస్ సీ సమావేశంలో పది రీచ్ ల నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, మైనింగ్ ఏ డీ గోవింద రాజు, భూగర్భ జల వనరుల శాఖ ఏ డీ రవి, నీటి పారుదల శాఖ ఈ.ఈ. బ్రహ్మానందరెడ్డి, ధన్వాడ, మరికల్, ఉట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# వారణాసి పాట చిత్రీకరణ

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి కలయికలో రూపొందుతున్న బహుభాషా చిత్రం 'వారణాసి'. ఈ సినిమా గత కొన్నిరోజులుగా హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇక్కడే ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో పాట చిత్రీకరణ చేస్తున్నట్లు సమాచారం. దీనికి ప్రముఖ కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ నృత్యరీతులు అందిస్తున్నట్లు తెలిసింది. ఈ పాట చిత్రీకరణ పూర్తయ్యాక చిత్ర బృందం మే నెలంతా విరామం తీసుకోనుందని.. జూన్‌లో షూట్ తిరిగి ప్రారంభించనున్నారని



తెలుస్తోంది. వివిధ యుగాలతో ముడిపడి సాగే ఆసక్తికర కథతో ఈ సినిమా ముస్తాబవుతుండగా.. మహేశ్ దీంట్లో శ్రీరాముడిగా, రుద్రగా రెండు పాత్రల్లో అలరించనున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సంగీతం: ఎంఎం కీరవాణి, కథ: కె విజయేంద్ర ప్రసాద్, ఎస్ఎస్ కంచి, మాటలు: దేవ కట్టా, ఛాయాగ్రహణం: పీఎస్ వినోద్.



# సల్మాన్‌తో వంశీ పైడిపల్లి మూవీ

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మరియు టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ శనివారం పట్టాలెక్కింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అగ్ర నిర్మాత దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం రెగ్యులర్ షూటింగ్ నేటి నుంచి ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో 'లేడీ సూపర్ స్టార్' నయనతార కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకాయి. బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి డైరెక్షన్‌లో నటించడం ఇదే మొదటిసారి కావడంతో ఈ పాన్-ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ నెలనుంచే షూటింగ్ మొదలవుతుందని గతంలోనే ప్రకటించిన చిత్ర బృందం, ఈరోజు నుంచి కెమెరా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించింది. యాక్షన్ మరియు ఎమోషన్స్ కలయికగా రానున్న ఈ చిత్రం 2027 ప్రథమార్థంలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.

NINADAM CINEMA

# కురుప్పులో త్రిషను ఒప్పించా

## దర్శకుడు ఆర్జె బాలాజీ వెల్లడి


నటుడిగా ప్రేక్షకులకు వినోదం పంచిన ఆర్జే బాలాజీ దర్శకుడిగానూ విజయం అందుకున్న సంగతి తెలిసిందే. 'మూకుతి అమ్మన్' (అమ్మోరు తల్లి), 'వీట్ల విశేషం' తర్వాత ఆయన తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' . తెలుగు టైటిల్ 'వీరభద్రుడు' సూర్య హీరోగా నటించిన ఈ సినిమా మే 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న బాలాజీ.. ఈ మూవీ హీరోయిన్, సంగీత దర్శకుడి ఎంపిక గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. నేను గతంలో త్రిషతో ఓ సినిమా చేయాలని అనుకున్నా. కానీ, అది సాధ్యపడలేదు. అందుకే 'కరుప్పు' కోసం సంప్రదించా. స్క్రిప్టు వినగానే ఆమెకు బాగా నచ్చడమే కాక, కథానాయిక పాత్రనూ ఇష్టపడటంతో నటించేందుకు ఆమె అంగీకరించారు. తన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ పూర్తయినా.. మాతో కలిసి సెట్‌కు వచ్చేవారు. 'ఆరు' తర్వాత 22 ఏళ్లకు మళ్లీ సూర్య- త్రిష కలిసి ఈ మూవీలో నటించారని పేర్కొన్నారు. మ్యూజిక డైరెక్టర్ గురించి మాట్లాడుతూ.. 'మూకుతి అమ్మన్' విడుదలయ్యాక నేను, ఏఆర్ రెహమాన్ మీట్ అయ్యాం. ఆ సమయంలోనే మేం కలిసి వర్క్ చేయాలని అనుకున్నాం. కొన్నాళ్ల విరామం తర్వాత 'కరుప్పు' కోసం ఆయన్ను కలిశా. వ్యక్తిగత కారణాల వల్ల ఈ సినిమాకి పని చేయలేకపోయారు అని తెలిపారు.





# సందీప్ కిషన్.. పవర్‌పేట

'పవర్ పేట'సినిమాపై అధికారిక ప్రకటన వెలువడింది. సందీప్ కిషన్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కనుంది. సందీప్ యాక్టింగ్ కెరీర్‌కు 16 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త సినిమా పోస్టర్‌ను టీమ్ విడుదల చేసింది. చెస్ బోర్డుపై రక్తపు మరకలు, ఎర్ర గులాబీతో డిజైన్ చేసిన పోస్టర్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రేమ, గౌరవం, రాజకీయం ప్రధానాంశాలుగా ఈ సినిమా తెరకెక్కనున్నట్లు అర్థమవుతోంది.



కృష్ణచైతన్య దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మణిశర్మ మ్యూజిక డైరెక్టర్. 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజరు చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మిస్తున్నారు. హీరోయిన్, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. ఓ ప్రియా ప్రియా, చిన్నదాన నీకోసం (ఇష్క్), గుండెజారి గల్లంతయ్యిందే తదితర హిట్ పాటలను రాసిన కృష్ణ చైతన్య 'రౌడీ ఫెలో'తో దర్శకుడిగా మారిన సంగతి తెలిసిందే. తర్వాత 'ఛల్ మోహన్ రంగ', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' తెరకెక్కించారు. ఎప్పటినుంచో 'పవర్ పేట'పై చర్చ నడుస్తోంది. చైతన్య ముందుగా ఈ సినిమాని నితిన్‌తో తెరకెక్కిస్తున్నట్లు గతంలో వార్తలొచ్చాయి. కానీ, అది కార్యరూపం దాల్చలేదు. ఈ క్రమంలో విశ్వక్‌సేన్ పేరు తెర పైకి వచ్చింది. దానిపైనా స్పష్టత రాకపోవడంతో.. సందీప్ కిషన్‌తో చేయనున్నారంటూ ఇటీవల ప్రచారం జరిగింది. ఎట్టకేలకు ఇప్పుడు అనౌన్స్‌మెంట్ వచ్చింది.

# బాలయ్యతో కొరటాల శివ మూవీ

ప్రస్తుతం కొరటాల శివ ఫోకస్ అంతా 'దేవర' సీక్వెల్ పైనే ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో కుదరడం లేదు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ ప్రాజెక్ట పూర్తయి 'దేవర-2' మొదలవ్వడానికి కనీసం ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టేలా ఉంది. ఈ ఖాళీ సమయాన్ని వృథా చేయకుండా, కొరటాల ఒక పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇప్పటికే ఈ కథను బాలయ్యకు వినిపించడం, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగిపోయాయని సమాచారం. అయితే నందమూరి అభిమానుల్లో మెదులుతున్న ప్రశ్న ఏంటంటే.. దేవర 2 కంటే ముందే ఈ సినిమా ఉంటుందా అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ డేట్స్ దొరికే వరకు వేచి చూడకుండా, బాలయ్యతో ఒక సెన్సేషనల్ ప్రాజెక్ట పూర్తి చేయాలని కొరటాల భావిస్తున్నారు. ఇది టాలీవుడ్ వరకు పరిమితమవుతుందా లేక పాన్ ఇండియా రేంజ్‌లో ఉంటుందా అనే క్లారిటీ రావాల్సి ఉంది. అయితే బాలయ్య క్రేజ్ ఇప్పుడు నేషనల్ లెవల్‌లో ఉంది కాబట్టి, ఇది భారీ లెవల్‌లోనే ఉండే అవకాశం ఉంది.బాలయ్య లైనప్ చూస్తుంటే ఫ్యాన్స్‌కు పూనకాలు రావడం ఖాయం. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో ఒకసినిమా పట్టాలెక్కనుంది. అలాగే వివేక ఆత్రేయ, క్రిష్ వంటి దర్శకులతో సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. ఈ గ్యాప్‌లో కొరటాల శివ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుంది..



ఒకవేళ ఈ సినిమా గనుక మొదలైతే, కొరటాల శివ దర్శకత్వంలో చేయబోయే దేవర-2 మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందా అనేది తెలియాల్సి ఉంది. బాలయ్య మార్క్ యాక్షన్.. కొరటాల మార్క్ సోషల్ మెసేజ్ కలిసి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయో చూడాలి. మరి ఎన్టీఆర్ కంటే ముందే కొరటాల బాలయ్య సినిమాను పూర్తి చేస్తారా.. ఈ సినిమా పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుంది.. అనే విషయాలు తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే. మన బాలయ్య ఊపు చూస్తుంటే ఏదైనా సాధ్యమే అనిపిస్తోంది.



# శౌర్యువ్ దర్శకత్వంలో విజయ్ కొత్త ప్రాజెక్ట్

ఇప్పటికే రెండు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ.. శౌర్యువ్ దర్శకత్వంలో నటించే అవకాశాలున్నాయంటూ ఇటీవల ప్రచారం జరిగింది. దానిపై శనివారం అధికారిక ప్రకటన వెలువడింది. శౌర్యువ్‌తో సినిమాని ప్రకటిస్తూ.. విజయ్ షేర్ చేసిన పోస్టర్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ పోస్టర్‌తో మూవీ టీమ్‌ని పరిచయం చేశారు. జంతువులు, ఆయుధాలను హైలైట్ చేయడంతో ఇది వైలెంట్ మూవీ అని అర్థమవుతోంది. 'ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమే' అనే క్యాప్షన్ బట్టి.. ప్రేమలో విఫలమైన ఓ యువకుడి కథగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు తెలుస్తోంది. 'హాయ్ నాన్న'తో తొలి ప్రయత్నంలోనే మెప్పించిన దర్శకుడు శౌర్యువ్. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంతో విజయం అందుకున్న ఆయన.. ఇప్పుడు యాక్షన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు పోస్టర్‌ని చూస్తే తెలుస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఈ సినిమాకి హేషబ్ అబ్దుల్ సంగీత దర్శకుడు. హాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ అలెజండ్రో మార్టినెజ్ ఈ చిత్రానికి వర్క్ చేయనుండటం విశేషం. హీరోయిన్ వివరాలు ఇంకా ప్రకటించలేదు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787